షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 337 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులసెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 23 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 337 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 23 October 2024 PAGES : 8 PRICE : 5/-

## మళ్లీ 30 విమానాలకు బాంబు బెదిరింపు



- ఇండిగో విమానాలు మిడిల్ ఈస్ట్ దేశాలకు మళ్లింపు..!
- ఇటీవల వరుసగా విమానాల్లో బాంబు ఉందంటూ ఫోన్లు, సోషల్ మీడియా పోస్టుల్లో పేర్కొనడంతో సర్వత్రా ఆందోళన
- సోమవారం రాత్రి నుంచి 30కిపై బెదిరింపులు
- గతవారం రోజుల్లో భారతీయ విమానయాన సంస్థలు నిర్వహిస్తున్న 120కిపైగా విమానాలకు బెదిరింపులు

## శాంతియుత పరిష్కారానికి మద్దతు ఇస్తా

- రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ప్రధాని మోదీ భేటీ.. కీలక వ్యాఖ్యలు
- ద్వైపాక్షిక సమావేశంలో మోదీ కీలక వ్యాఖ్యలు
- శాంతి పునరుద్ధరణకు సహకారం అందించేందుకు భారత్ సదా సంసిద్ధంగా ఉంటుంది
- "రష్యా – ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న ఘర్షణ అంశంపై నేను నిరంతరం మీతో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నాను
- శాంతి, స్థిరత్వం స్థాపనకు మేము సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం






## ఏపీలో సర్టిఫికెట్ల కష్టాలకు టాటా

- వాట్సాప్‌లో ఇప్పంది మెటా
- యువగళంలో సర్టిఫికెట్ల కోసం ప్రజల కష్టాలు తెలుసుకున్న లోకేశ్
- వాట్సాప్ ద్వారా జారీ చేసే ఏర్పాటు చేస్తానని లోకేశ్ హామీ
- అధికారంలోకి రాగానే మాట నిలుపుకునే ప్రయత్నం
- వాట్సాప్ మాతృసంస్థ మెటాతో కీలక ఒప్పందం
- సర్టిఫికెట్ల జారీ, బిల్లుల చెల్లింపు, ఈ గవర్నెన్స్ సేవలు అందించనున్న మెటా

**న్యూఢిల్లీ**

కుల ధృవీకరణ సర్టిఫికెట్ కావాలంటే మూడు గవర్నమెంట్ ఆఫీసులు, నలుగురు వరకూ వివిధ హోదాల అధికారులు, సిబ్బంది చుట్టూ ఓ వారం రోజులు తిరగాల్సిందే. కరెంటు, నల్లా, ఇంటి పన్ను, ఇతరత్రా బిల్లులు చెల్లించాలంటే సంబంధిత కార్యాలయాల్లో ఇప్పటికీ ఎడతెగని క్యూలలో నిరీక్షణ తప్పదు. నాడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రలో ఈ సర్టిఫికెట్ల కష్టాలను యువత - మిగతా3లో

# గేమ్ ఛేంజర్‌గా డ్రోన్ టెక్నాలజీ




- భవిష్యత్తులో డేటా ఆస్తిగా మారుతుంది
- మీ దగ్గర డేటా ఉంటే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వాడి అద్భుతాలు చెయ్యొచ్చు
- డ్రోన్ లకు ప్రోగ్రాం ఇచ్చి ఇన్నొవేషన్ తెప్పించుకోవచ్చు
- వరదల సమయంలో ఆహారాన్ని ఫుడ్ సప్లైకి వాడాం
- భవిష్యత్తులో దేశానికైనా, కంపెనీకైనా డేటానే ఎంతో కీలకం
- ఏపీని డ్రోన్ హబ్‌గా తీర్చిదిద్దుతాం.. డ్రోన్ల సాంకేతికత గేమ్ ఛేంజర్
- రాబోయే కాలంలో సమాచారమే విలువైన సంపద
- డ్రోన్ మార్కెట్ విస్తరణకు తానే బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తా : సీఎం

**అమరావతి**

డ్రోన్ల సాంకేతికత ఓ గేమ్ ఛేంజర్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. డ్రోన్లు, మొబైల్ ఫోన్లు, సీసీటీవీ కెమెరాలు, యాప్స్, శాటిలైట్ డేటాను క్రోడీకరించి విలువైన సమాచారాన్ని క్రోడీకరించవచ్చని పేర్కొన్నారు. రాబోయే కాలంలో సమాచారమే విలువైన సంపదగా మారనుందని అమరావతి డ్రోన్ సమ్మిట్‌లో చంద్రబాబు వివరించారు. అమరావతి డ్రోన్ సమ్మిట్ 2024ను ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. కేంద్ర పౌర విమానయాన శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఏపీ డ్రోన్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళగిరి సీకె కన్వెన్షన్‌లో డ్రోన్ సమ్మిట్ నిర్వహిస్తున్నారు. డ్రోన్ సమ్మిట్‌లో 6929 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు. 53 స్టాల్స్‌లో డ్రోన్‌ల ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఏపీని డ్రోన్ హబ్‌గా తీర్చిదిద్దటమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది. అమరావతి డ్రోన్ సమ్మిట్‌లో ఏపీ డ్రోన్ కార్పొరేషన్ రెండు ఒప్పందాలు కుదుర్చుకుంది. డ్రోన్ పైలట్ శిక్షణపై క్వాలిటీ కంట్రోల్ - మిగతా3లో



## ఏ ముఖ్యమంత్రి చేయని దుర్మార్గాలు జగన్ చేశారు

- గొట్టిపాటి రవికుమార్
- ముంబై హీరోయిన్ ను పోలీసు అధికారులతో వేధించారన్న గొట్టిపాటి
- రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను నాశనం చేశారని విమర్శ
- రాష్ట్రాన్ని గాడిలో పెట్టే దిశగా చంద్రబాబు పని చేస్తున్నారని కితాబు



## జగన్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసింది

- రూ. 1674 కోట్లు బకాయిలు రైతులకు వైసీపీ ప్రభుత్వం చెల్లించలేదు
- రూ. 13 లక్షల కోట్లు అప్పులు చేసి వెళ్లిపోయారు
- ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు అప్పగించిన 48 గంటల్లోపు రైతుల అకౌంట్లో డబ్బులు పడతాయి
- మొదటి రకం ధాన్యానికి మద్దతు ధర రూ. 2350లకు కొంటాం
- రైతులకు నచ్చిన రైస్ మిల్లులో ధాన్యాన్ని అమ్ముకోవచ్చని వెల్లడి
- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**ఏలూరు**

జగన్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. గత ఐదు సంవత్సరాలు వ్యవస్థలను వ్యక్తిగత అవసరాలకు, వారి స్వలాభం కోసం ఉపయోగించుకున్నారని ఆరోపించారు. రూ. 1674 కోట్లు బకాయిలు రైతులకు వైసీపీ ప్రభుత్వం చెల్లించలేదని మండిపడ్డారు. ఇవాళ(మంగళవారం) ఏలూరులో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు, ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ... రూ. 13 లక్షల కోట్లు అప్పులు చేసి వెళ్లిపోయారని ఆరోపించారు. ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు అప్పగించిన 48 గంటల్లోపు రైతుల అకౌంట్లో డబ్బులు పడతాయని స్పష్టం చేశారు. మొదటి రకం ధాన్యానికి మద్దతు ధర రూ. 2350లకు కొంటామని తెలిపారు. రైతులకు - మిగతా3లో

# శివారు గ్రామాల్లో తగ్గిన మద్యం అమ్మకాలు

- ఇటీవలే ప్రైవేట్ మద్యం షాపులు ఓపెన్ అయ్యాయి.
- కస్టమర్లకు నచ్చిన మద్యం విక్రయిస్తున్నారు
- ఏపీలో నాణ్యమైన మద్యం దొరుకుతుండడంతో సరిహద్దు గ్రామాల్లోని తెలంగాణ వైన్ షాపుల్లో మద్యం విక్రయాలు తగ్గినట్లు తెలుస్తోంది



**విజయవాడ**

ఏపీలో కొత్త మద్యం పాలసీ అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇటీవలె ప్రైవేట్ మద్యం షాపులు ఓపెన్ అయ్యాయి. కస్టమర్లకు నచ్చిన మద్యం విక్రయిస్తున్నారు. ఏపీలో నాణ్యమైన మద్యం దొరుకుతుం డడంతో సరిహద్దు గ్రామాల్లోని తెలంగాణ వైన్ షాపుల్లో మద్యం విక్రయాలు తగ్గినట్లు తెలుస్తోంది.ఏపీలో మందుబాబులు... ఎన్నాళ్లో వేచిన ఉదయం, ఈనాడే ఎదురవుతుంటే అంటూ ఫుల్ ఖుషీ అవుతున్నారు. కళ్ల ముందు క్వాలిటీ మద్యం కనిపిస్తుంటే ఆ ఆనందం చెప్పలేనంత అంటున్నారు. అయితే ధరల విషయం మాత్రం మందుబాబులు కాస్త అసంతృప్తితో ఉన్నారు. క్వాలిటీ మద్యం అయితే దొరుకుతుంది కానీ ధరలు మాత్రం తగ్గలేదంటున్నారు. మరికొన్ని రోజుల్లో మద్యం ధరలు తగ్గుతాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. - మిగతా3లో



## ఇసుక పూర్తిగా ఉచితమని సీఎం చంద్రబాబు స్పష్టంగా చెప్పారు

- మంత్రి పార్థసారథి
- ఏపీలో ఇసుకను పూర్తి ఉచితం చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- వైసీపీ నేతల ప్రచారాన్ని నమ్మవద్దన్న మంత్రి పార్థసారథి
- ఇసుక కావాల్సిన వారు సొంత వాహనాల్లో తీసుకెళ్లవచ్చని వెల్లడి

# ఏపీలో సర్టిఫికెట్ల కష్టాలకు టాటా...

-మొదటిపేజీ తరువాయి

ఏకరువు పెట్టారు. వాట్సాప్ లో ఒక టెక్ట్స్ మెసేజ్ చేస్తే ఇంటికి, మనిషికి అవసరమైన సమస్త వస్తువులు వస్తున్నప్పుడు, సేవలు అందుతున్నప్పుడు.. ఒక సర్టిఫికెట్ కోసం ఆఫీసులు చుట్టూ పనులు మానుకుని మరీ తిరగాల్సిన పరిస్థితికి చెక్ పెడతామని, ప్రభుత్వంలోకి రాగానే... వాట్సాప్ ద్వారా పర్మినెంట్ సర్టిఫికెట్ పొందే అవకాశం కల్పిస్తామని నారా లోకేశ్ హామీ ఇచ్చారు. అధికారంలోకి రాగానే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నెరవేరుస్తోంది. విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నారా లోకేశ్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ ప్రాధాన్యతాక్రమంలో అమలు చేస్తున్నారు. ప్రతి ఏటా క్యాస్ట్ సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా వాట్సాప్ ద్వారా పొందే పద్ధతి అందుబాటులోకి తీసుకొస్తున్నారు. అలాగే వివిధ రకాల బిల్లులు వాట్సాప్ ద్వారా చెల్లించేయవచ్చు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్ స్టా ఫ్లాట్ ఫామ్స్ ద్వారా ప్రపంచమంతా విస్తరించిన మెటాతో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకోనుంది. ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో ప్రజలకు ప్రభుత్వం నుంచి పౌరసేవలు వాట్సాప్ బిజినెస్ ద్వారా అందించేందుకు మెటా అంగీకరించింది. మెటా ఫ్లాట్ ఫాం వాట్సాప్ బిజినెస్ ద్వారా ఇకపై క్యాస్ట్, ఇతరత్రా సర్టిఫికెట్లు వేగంగా, సులభంగా పొందేందుకు వీలవుతుంది. అలాగే నకిలీలు, ట్యాంపరింగ్ అవకాశం లేకుండా పారదర్శకంగా ఆన్‌లైన్‌లోనే సర్టిఫికెట్ల జారీ ఉంటుంది. మెటా నుంచి కన్సల్టేషన్ టెక్నికల్ సపోర్ట్, ఈ గవర్నెన్స్ అమలు, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా మరిన్ని పౌర సేవలు ఏపీ ప్రభుత్వానికి అందించేలా మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో ఏపీ అధికారులు, మెటా ప్రతినిధులు ఢిల్లీ లోని 1 జన్ పథ్ లో జరిగిన కార్యక్రమంలో ఎంవోయూ (ఒప్పందం) చేసుకున్నారు.



**యువగళం హామీలు నెరవేర్చడంలో మెటాతో ఎంవోయూ ఒక మైలురాయి: మంత్రి నారా లోకేశ్**

మెటాతో ఎంవోయూ ఒక చారిత్రాత్మకమైన మైలురాయి అని మంత్రి లోకేశ్ అభివర్ణించారు. "యువగళం పాద యాత్రలో విద్యార్థులు, నిరుద్యోగులు వివిధ సర్టిఫికెట్ల కోసం పడుతున్న కష్టాలు ప్రత్యక్షంగా చూసి... మొబైల్‌లోనే ఆయా సర్టిఫికెట్లు అందిస్తాం అని హామీ ఇచ్చాను. మాట ఇచ్చినట్టే వాట్సాప్ లోనే సర్టిఫికెట్లు, పౌరసేవలు పొందేలా నేడు మెటాతో ఒప్పందం చేసుకు న్నాం. రానున్న రోజుల్లో మరిన్ని సేవలు ఆన్‌లైన్‌లో అతి సులువుగా, పారదర్శకంగా, అతి వేగంగా పొందే ఏర్పాట్లు చేస్తాం" అని లోకేశ్ భరోసా ఇచ్చారు.

**ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చాలా సంతోషం: మెటా ఇండియా**

మెటాలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సేవలను వాడుకుని వాట్సాప్ ద్వారా ఏపీ ప్రజలకు పౌర సేవలను అందించేందుకు ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్ సంధ్యా దేవనాథన్ ప్రకటించారు. అందరూ తమకు కావాల్సిన సేవలు పొందేందుకు వీలుగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, వాట్సాప్ అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్ ఫేస్ ఉంటుందని, మా డిజిటల్ టెక్నాలజీని వాడుకుని ఏపీ ప్రభుత్వం ద్వారా ప్రజలకు మరిన్ని ఉత్తమసేవలు అందించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు.

# గేమ్ ఛేంజర్‌గా డ్రోన్ టెక్నాలజీ

-మొదటిపేజీ తరువాయి

ఆఫ్ ఇండియాతో రాష్ట్ర ప్రభుత్వం మొదటి ఒప్పందం చేసుకుంది. తిరుపతి ఐఐటీని నాలెడ్జ్ పార్ట్‌నర్‌గా చేర్చుకుంటూ రెండో ఒప్పందం కుదుర్చుకుంది. డ్రోన్ మార్కెట్ విస్తరణకు తానే బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. తానే ఈ రంగాన్ని ప్రోత్సహించకుంటే ఇంకెవరూ ప్రోత్సహిం చలేరన్నారు. ఎక్కువ నిబంధనలతో ఇబ్బంది పెట్టొద్దని కేంద్ర పౌరవిమానయాన శాఖకు విజ్ఞప్తి చేశారు. యువత, డ్రోన్ తయారీ పరిశ్రమలు, కేంద్ర పౌరవిమానయాన శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కలిసి పనిచేస్తూ అద్భుతాలు సష్టిద్దామని పిలుపునిచ్చారు. వినూత్న ఆలోచనల దిశగా విద్యార్థులను మలచాలని విశ్వవిద్యాలయాలకు విజ్ఞప్తి చేశారు. సర్వీస్ ప్రొవైడర్‌కు ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ హబ్ కానుందని వెల్లడించారు. ఇప్పుడు యుద్ధాల్లో కూడా వాడే డ్రోన్లను అభివద్ధి కోసం వినియోగించాలనుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నాలెడ్జ్ ఎకానమీని అభివద్ధి చేయటమే ఆంధ్రప్రదేశ్ ముఖ్య లక్ష్యమని వెల్లడించారు. భవిష్యత్తులో డేటా ఆస్తిగా మారుతుందని, మీ దగ్గర డేటా ఉంటే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వాడి అద్భుతాలు చెయ్యొచ్చునని సీఎం చంద్రబాబు అన్నారు. డ్రోన్ లకు ప్రోగ్రాం ఇచ్చి ఇన్ఫర్మేషన్ తెప్పించుకోవచ్చునని, వరదల సమయంలో ఆహారాన్ని ఫుడ్ సప్లైకి వాడామని చెప్పారు. లక్షా 50 వేల మందికి డ్రోన్ ద్వారా ఆహరం అందించామన్నారు. సిటీలో ఎంత చెత్త పేరుకుపోయిందో డ్రోన్ లు పంపి తెలుసకున్నామన్నారు. దీంతో ఆ చెత్తను వెంటనే ఎత్తేశామని, రేపు ఇదే డ్రోన్ ఓ గేమ్ చేంజర్ అవుతందని ఆయన పేర్కొన్నారు. దీన్ని వ్యావసాయం, మూళిక సధుపాయాలు విషయంలో వాడడం ద్వారా అద్భుతాలు సాధించొచ్చునని అన్నారు. వాటిని ట్రాఫిక్ వైలేషన్, డ్రంకన్ వైలేషన్‌లు జరగకుండా చూస్తున్నామని, భవిష్యత్తులో తప్పుచేసి వారిని పట్టుకోవడానికి డ్రోన్‌లు వాడుతామని చెప్పారు. భవిష్యత్తు ఎలా ఉండబోతోందో మీకు చెప్పదల్చుకున్నానని.. డ్రోన్ తయారీ దారులకు ఈ సదస్సు ద్వారా ఓ అవకాశం వస్తుందన్నారు. ఇప్పుడు కొన్ని దేశాలు డ్రోన్ లను యుద్దాలకోసం వాడుతున్నారని.. తాను మాత్రం డ్రోన్ ద్వారా డెవలెప్‌మెంట్ చేస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 20వేల మంది డ్రోన్ పైలట్లకు శిక్షణ ఇవ్వాలన్నది లక్ష్యమని వివరించారు. అమరావతిని దేశానికి డ్రోన్ నగరంగానూ, ఆంధ్రప్రదేశ్‌ను డ్రోన్ హబ్‌గా తీర్చి దిద్దుతామని స్పష్టం చేశారు. అందరి ఆలోచనలతో 15 రోజుల్లో డ్రోన్ పాలసీ ప్రకటిస్తామన్నారు. కర్నూల్ సమీపంలోని ఓర్వకల్లు వద్ద 300 ఎకరాల భూమిని డ్రోన్ హబ్ కోసం కేటాయిస్తున్నామని తెలిపారు. నూతన ఆవిష్కరణలకు ఇది కేంద్రం కావాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. డ్రోన్ల సాయంతో రౌడీ షీటర్లకు ఛాలెంజ్ విసరబోతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. డ్రోన్ల ద్వారా విజిబుల్ పోలీసింగ్ తగ్గించి శాంతిభద్రతల పరిరక్షణ మెరుగుపడేలా చేస్తామని తెలిపారు. అసాంఘిక శక్తులు, రౌడీషీటర్ల కదలికలు ట్రాఫిక్ సమస్యలు ఇలా పోలీస్ శాఖలో డ్రోన్ల విస్తత వినియోగానికి కషి చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో దేశానికైనా, కంపెనీకైనా డేటానే ఎంతో కీలకమని, డేటాని ఏఐకి అనుసాధించుకుంటే అద్భుతాలు సష్టించవచ్చని వెల్లడించారు. విజయవాడ వరదల్లో దాదావు లక్షన్నర మందికి డ్రోన్ల సాయంతో ఆహారం అందివ్వటం ఓ వినూత్న ప్రయోగమని వ్యాఖ్యానించారు. డ్రోన్ సాయంతో రియల్ టైమ్‌లో 20 వేల మెట్రిక్ టన్నుల చెత్తను గుర్తించి ఎత్తివేయించామని గుర్తు చేశారు. రేపటి తరానికి డ్రోన్లు గేమ్ చేంజర్లని స్పష్టం చేశారు. వైద్యం, వ్యవసాయం, రహదారుల నిర్మాణం ఇలా వివిధ రంగాల్లో డ్రోన్ల వినియోగం కీలకం కానుందని పేర్కొన్నారు. ఈ వినూత్న ఆలోచనలకు లాజికల్ పరిష్కారం చూపాల్సిన బాధ్యత దేశంలోనే మొదటిసారిగా 5,500 డ్రోన్లతో షో..

ఆంధ్రప్రదేశ్ ప్రపంచానికే డ్రోన్ హబ్ గా మారాలని ఆకాంక్షిస్తున్నా అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. డ్రోన్ల సమర్థ వినియోగం ద్వారా అత్యవసర సేవలు అందించటం సరికొత్త విప్లవమని తెలిపారు. గత 10ఏళ్లలో కేంద్ర పౌర విమానయాన రంగంలో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. 74 విమానాశ్రయాలను 157కి గత పదేళ్లలో పెంచామని, రానున్న రోజుల్లో 200పై చిలుకు విమానాశ్రయాల అభివద్ధి దిశగా కషి చేస్తున్నామని పేర్కొన్నారు. 132 డ్రోన్ పైలెట్ శిక్షణ కేంద్రాల ద్వారా ఎన్నో విప్లవాత్మక మార్పులు తెస్తున్నామని వెల్లడించారు. కొత్త తరం, కొత్త ఆలోచనలు, కొత్త రకం డ్రోన్ల లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, అనిత అచ్చెన్నాయుడు, గుమ్మడి సంధ్యారాణి, ఎస్.సవిత తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే స్థలాలతో నయా రాజకీయం

**విజయవాడ :** విజయవాడలో దశాబ్దాలుగా సాగుతున్న రైల్వే స్థలాల ఆక్రమణలు అడ్డు అదుపు లేకుండా సాగుతున్నాయి. గత మూడు నాలుగు దశాబ్దాలుగా నగరంలో ఖాళీ స్థలం కనిపిస్తే జెండాలు పాతడం, కాలనీలకు కాలనీలు పుట్టుకొస్తున్నా అధికారులు చోద్యం చూశారు. నేడు దానికి మూల్యం చెల్లిస్తున్నారు.విజయవాడ నగరం నడిబొడ్డున ఖరీదైన రైల్వే స్థలాలు ఏళ్ల తరబడి కబ్జాలకు గురవుతున్నా రైల్వే అధికారులు చోద్యం చూస్తుండటంతో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. రైల్వే విస్తరణ, అభివృద్ధి పనులకు భూమి అవసరమైనా వినియోగించలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. చెన్నై-న్యూఢిల్లీ గ్రాండ్ ట్రంక్ మార్గంలో విజయవాడ పర్మనెంట్ వే డిపార్ట్‌మెంట్ సౌత్ సెక్షన్ పరిధిలో ఉన్న రైల్వే భూములు కొన్నేళ్లుగా ఆక్రమణలకు గురవుతూ వచ్చాయి. మొదట్లో సంచార జాతుల ప్రజలు రైల్వే ట్రాకుల వెంబడి గుడిసెలు వేసుకుని నివాసం ఉండటంతో రైల్వే అధికారులు వారిని చూసి చూడనట్టు వదిలేశారు90వ దశకం నుంచి వాటిలో ఆక్రమణలు మొదలయ్యాయి. విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ పరిధిలో విజయవాడ-కొండపల్లి సెక్షన్ పరిధిలో డౌన్‌లైన్ వెంబడి 90లలో సంచార ప్రజలు గుడిసలు ఉండేవి. మిగిలిన భూములన్నీ ఖాళీగా ఉండేవి. ఆ తర్వాత కాలంలో ప్రజా ప్రతినిధులు రైల్వే స్థలాలను ఫ్లాట్లుగా వేసి విక్రయించడం మొదలైంది.దీనికి ప్రధానంగా కొన్ని రాజకీయ పార్టీలు అండగా నిలిచాయి. మొదట జెండాలు పాతడం, రైల్వే అధికారులు పట్టించుకోకపోతే వాటిలో ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరిగేది. గత 25-30ఏళ్లలో దశల వారీగా ఎన్నికైన ప్రతి కార్పొరేటర్ రైల్వే స్థలాలను కబ్జా చేయడంలో కీలక పాత్ర పోషించారు. అయా ప్రాంతాలకు తమ ఏకంగా తమ పేర్లను కూడా పెట్టేశారు.చెన్నై-న్యూ ఢిల్లీ గ్రాండ్ ట్రంక్ మార్గంలో కాజీ పేట నుంచి విజయవాడ వరకు ప్రస్తుతం ఉన్న రైల్వే ట్రాకులు రద్దీని ఏమాత్రం తట్టుకోలేకపోతున్నాయి. విజయవాడ రైల్వే స్టేషన్‌కు నిత్యం 250కు పైగా ప్యాసింజర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు వస్తుంటాయి. ఉత్తర దక్షిణ భారత దేశాల వెళ్లే ప్రతిరైలు విజయవాడ జంక్షన్‌కు రావాలంటే ఉన్న మూడు లైన్లు సరిపోవడం లేదు. వీటితో పాటు మరో 70కు పైగా గూడ్స్ రైళ్లను కూడా విజయవాడ మీదుగా అనుమతించాలి.




దాదాపు 325 రైళ్లను 24 గంటల్లో నియంత్రించడం రైల్వే శాఖపై ఒత్తిడిగా ఉంటోంది. ఔటర్లలో రైళ్లు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. విజయవాడలో 10 ప్లాట్‌ఫామ్‌లు ఉన్నా రైళ్ల రాకపోకలు సమయానికి నిర్వహించలేకపోతు న్నారు. ఆధునిక పరిజ్ఞానంతో రైళ్లను నియంత్రిస్తున్నా ఒకదాని తర్వాత మరొకటి క్యూ కడుతుండటంతో మరిన్ని రైల్వే ట్రాకుల్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏర్పడింది. విజయవాడ రైల్వే స్టేషన్‌కు ఒకటిన్నర కిలోమీటర్ దూరంలో ఉన్న భూమి ఆక్రమణలకు గురి కావడంతో రైళ్లను నిలపడం, కొత్త రైల్వే ట్రాకుల్ని నిర్మించడం కష్టంగా మారింది. రైల్వే భూముల్ని యథేచ్ఛగా కబ్జా చేయడంలో రాజకీయ పార్టీలు కీలకంగా వ్యవహరించాయి. విజయవాడ-కాజీపేట, విజయవాడ -విశాఖపట్నం మార్గాల్లో భారీ ఎత్తున రైల్వే భూములు అన్యాక్రాంతం అయ్యాయి. వాటిలో శాశ్వత నివాసాలు వెలిశాయి. ఇన్నేళ్లుగా వాటిని అడ్డుకోవడంలో రైల్వే అధికారులు పూర్తిగా మొద్దు నిద్రపోయా రు. కొన్ని చోట్ల ప్రార్థనామందిరాలు కూడా ఏర్పాటు చేశారు. అవి రైల్వే స్థలాలని తెలిసినా భవిష్యత్తులో ఆక్రమణలు తొలగించకుండా వ్యూహాత్మకంగా ఇలా నిర్మాణాలు చేపట్టారనే ఆరోపణలు ఉన్నాయి.రైల్వే అధికారులు చేపట్టన విస్తరణ పనుల్ని రాజకీయ నేతలు అడ్డుకుంటున్నారు. విజయవాడ రైల్వే జంక్షన్ అభివృద్ధిలో భాగంగా కాజీపేట-విజయవాడ సెక్షన్ పరిధిలో ఆక్రమణల్ని తొలిగిస్తామని రైల్వే అధికారులు ప్రకటించారు. పక్షం రోజుల్లో ఆక్రమణలు తొలగించాలని స్పష్టం చేశారు. దీంతో రైల్వే స్థలాలకు పట్టాలు మంజూరు చేయాలంటూ కొత్త ఆందోళన ప్రారంభమైంది.వీటికి అన్ని పార్టీలు మద్దతిస్తున్నాయి. రైల్వే స్థలాల్లో ఆక్రమణలకు విద్యుత్, తాగునీరు, రోడ్ల నిర్మాణం వంటి పనులకు స్థానిక నేతలు గతంలో డబ్బులు వసూలు చేశారు. కార్పొరేషన్ డబ్బులతో సదుపాయాలు కల్పించి ప్రజల నుంచి వసూలు చేసిన సొమ్ము తమ ఖాతాల్లో వేసుకున్నారు. రైల్వే అధికారుల హెచ్చరికలతో ఆందోళనలు మొదలు పెట్టారు. రైల్వే భూముల్లో గతంలో మార్కింగ్ చేసి బోర్డులు ఏర్పాటు చేసినా వాటిని గుట్టు చప్పుడు కాకుండా తొలగించి ఫ్లాట్లుగా అమ్మేశారు.తెలిసి కొందరు, తెలియక కొందరు రైల్వే స్థలాల్లో భారీ భవనాలు నిర్మించేశారు. తమకు అవసరం వచ్చినపుడు చూద్దామనుకుని రైల్వే అధికారులు ఉదాసీనంగా వ్యవహరించారు. ఇప్పుడు వాటిని తొలగించాల్సిందేనని రైల్వేశాఖ స్పష్టం చేయడంతో లబోదిబోమంటున్నారు.

## వైసీపీ నేతలు జాగ్రత్తగా మాట్లాడాలి
## ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి

**ఉమ్మడి నెల్లూరు:** వైసీపీ నేతలు మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి హెచ్చరించారు. చిల్లకూరు మండలం నాంచారం పేటలో వైసీపీ వర్గీయులు టీడీపీ కార్యకర్త మల్లారపు హరిప్రసాద్‌పై దాడి చేసి హత్య చేశారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మార్చురీలో ఉన్న హరిప్రసాద్ మృతదేహాన్ని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన వారిలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ, తిరుపతి పార్లమెంట్ నియోజక వర్గం టీడీపీ అధ్యక్షుడు నరసింహ యాదవ్ ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు టీడీపీ నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి మాట్లాడుతూ... వైసీపీ మూకలు టీడీపీ కార్యకర్త హరిప్రసాద్‌పై బీరు బాటిళ్లతో పెట్రోల్ పోసి, దాడి చేసి దారుణంగా హత్య చేయడం దారుణమని అన్నారు. అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్‌ను మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్లు సర్వనాశనం చేసి ప్యాలెస్‌లో శాంతి వచనాలు చెబుతున్నారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు శాంతియుతగా ఉండాలని చెప్పడంతో టీడీపీ శ్రేణులు మౌనంగా ఉన్నారని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి తెలిపారు.

## జగన్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసింది

-మొదటిపేజీ తరువాయి

నచ్చిన రైస్ మిల్లులో ధాన్యాన్ని అమ్ముకోవచ్చని వెల్లడించారు. గోనెసంచులు హమాలి ట్రాన్స్‌పోర్ట్ ప్రభుత్వమే భరించి రైతుల ఖాతాలో డబ్బులు వేస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

## ఇసుక పూర్తిగా ఉచితమని
## సీఎం చంద్రబాబు స్పష్టంగా చెప్పారు

ఇసుక అంశంలో వైసీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యల పట్ల మంత్రి కొలుసు పార్థసారథి స్పందించారు. ఇసుకపై వైసీపీ నేతలు చేసే ఆరోపణలను నమ్మవద్దని అన్నారు. ఇసుక పూర్తిగా ఉచితమని సీఎం చంద్రబాబు స్పష్టంగా చెప్పారని వెల్లడించారు. వైసీపీ నేతల ఆరోపణలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. ఇసుక కావాల్సిన వారు సొంత వాహనాల్లో తీసుకెళ్లవచ్చని, ఇసుక తవ్వకాల ఖర్చులు మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని అన్నారు. ఉచిత ఇసుకను దారిమళ్లిస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి పార్థసారథి హెచ్చరించారు.

## ఏ ముఖ్యమంత్రి చేయని దుర్మార్గాలు జగన్ చేశారు

వైసీపీ అధినేత జగన్ పై ఏపీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శలు గుప్పించారు. ఏ ముఖ్యమంత్రి చేయని దుర్మార్గపు పనులను ఐదేళ్ల పాలనలో జగన్ చేశారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను పట్టించుకోలేదని అన్నారు. జగన్ చేసిన అరాచకాల వల్ల రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయని చెప్పారు. వైసీపీ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నాశనమయిందని దుయ్యబట్టారు. అందుకే వైసీపీని 11 స్థానాలకు ప్రజలు పరిమితం చేశారని ఎద్దేవా చేశారు. ముంబై హీరోయిన్ ను పోలీసు అధికారులతో వేధించారని గొట్టిపాటి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత శాంతిభద్రతలు గాడిలో పడ్డాయని చెప్పారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు ఎవరు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. చంద్రబాబు సీఎం అయిన మొదటి రోజు నుంచే రాష్ట్రాన్ని గాడిలో పెట్టే దిశగా పని చేస్తున్నారని చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీలు ఒక్క రూపాయి కూడా పెంచలేదని గుర్తు చేశారు.
ఎంతో ముందుచూపుతో 20 ఏళ్ల క్రితమే ముఖ్యమంత్రి చంద్రబాబు టెక్నాలజీని అభివృద్ధి చేశారని తెలిపారు. విద్యుత్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. అన్ని రంగాల్లో పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

## శివారు గ్రామాల్లో
## తగ్గిన మద్యం అమ్మకాలు



-మొదటిపేజీ తరువాయి

ఏపీలో ఇటీవల కొత్త మద్యం పాలసీ ప్రారంభం అయ్యింది. వైసీపీ హయాంలోని ప్రభుత్వ మద్యం దుకాణాలను రద్దు చేసి, ప్రైవేట్ వారికి లాటరీ విధానంలో అందించింది కూటమి ప్రభుత్వం. ప్రైవేట్ మద్యం షాపుల నుంచి ప్రభుత్వానికి భారీగానే ఆదాయం వస్తుంది.రెండేళ్ల పాటు కొత్త మద్యం పాలసీ అమల్లో ఉంటుంది. ఇక మద్యం షాపులు దక్కించుకున్న వారికి సిండికేట్ల బాధ తప్పడంలేదు. ఎమ్మెల్యేలు, వారి అనుచరులకు వాటాలు ఇవ్వాలన్సి పరిస్థితులు ఉన్నాయని అంటున్నారు. మద్యం లాభసాటి వ్యాపారం కాబట్టి షాపులు దక్కించుకున్న వారు...వాటాలు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఇన్నాళ్లు నాసిరకం మద్యం తాగలేక పక్క రాష్ట్రాల వైపు చూసేవాళ్లమని, ఇక ఏపీలోనే నాణ్యమైన మందు దొరుకుతుందంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎవరైనా తెలంగాణ నుంచి ఏపీకి వస్తుంటే...ఫలానా మద్యం తీసుకురా అని చెప్పేవారమని, ఇప్పుడు ఆ పరిస్థితి మారిందంటున్నారు. తెలంగాణ సరిహద్దు గ్రామాల వారు... బోర్డర్ దాటి వెళ్లి బ్రాండెడ్ మద్యం తాగివచ్చే వారు. దీంతో తెలంగాణలో బ్రాండెడ్ బ్రాండ్ల మద్యం అమ్మకాలు జోరుగా సాగేవి. గత వారం రోజులుగా తెలంగాణ సరిహద్దు గ్రామాల్లో మద్యం అమ్మకాలు మునుపటి కంటే కాస్త తగ్గాయని వ్యాపారులు అంటున్నారు.ఏపీ సరిహద్దు గ్రామాల్లోని తెలంగాణ మద్యం షాపుల్లో నిత్యం రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు అదనపు లిక్కర్ విక్రయాలు జరిగేవి. ఏపీలో కొత్త మద్యం పాలసీ అందుబాటులోకి రావడం, బ్రాండెడ్ మద్యం దొరుకుతుండడంతో బోర్డర్ సమీపంలోని తెలంగాణ మద్యం షాపుల్లో విక్రయాలు కాస్త తగ్గాయని సమాచారం. తెలంగాణ సరిహద్దు ప్రాంతంలోని సత్తుపల్లి, అశ్వారావుపేట, భద్రాచలం, మధిర, కోదాడ, హుజుర్‌నగర్, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ నియోజకవర్గాలలో మద్యం విక్రయాలు మందగించాని తెలుస్తోంది. కోదాడ, హుజుర్‌నగర్ నియోజకవర్గాల్లో సరిహద్దు ప్రాంతంలో 12 మద్యం దుకాణాలు ఉండగా... ఒక్కో షాపులో రోజుకు రూ1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు ఏపీ మందుబాబు బ్రాండెడ్ మద్యాన్ని విక్రయించేవారు. ఈ లెక్కన అన్ని షాపుల్లో రోజుకు రూ.24 లక్షలు, నెలకు రూ.7 కోట్ల పైగా ఏపీ మందుబాబులు మద్యం కొనుగోలు చేసేవారు. ఇప్పుడు ఈ విక్రయాలు తగ్గాయని అక్కడి వ్యాపారులు అంటున్నారు.ఏపీ, తెలంగాణలో మద్యం ధరలు పోలిస్తే... ప్రస్తుతం ఏపీలోనే మద్యం ధరలు అధికంగా ఉన్నాయి. క్వార్టర్ లో రూ.10 నుంచి 20, ఫుల్ రూ.50 నుంచి రూ.100 ఏపీలో అధికంగా ఉన్నాయి. అయితే ఇన్నాళ్లు మద్యం నాణ్యత బాగోలేక, తెలంగాణ సరిహద్దు గ్రామాలకు వెళ్లి అక్కడ మద్యం కొనుగోలు చేసేవారు. ఇప్పుడు ఏపీలో నాణ్యమైన మద్యం దొరుకుతుండడంతో... ఖర్చును లెక్కచేయడంలేదు మద్యం ప్రియులు. ఇదిలా ఉంటే త్వరలోనే తెలంగాణ కూడా మద్యం ధరలు పెరిగే అవకాశం ఉందని వార్తలు వస్తున్నారు. క్వార్టర్ రూ.20, బీరుపై రూ.10 పెంచే యోచనలో తెలంగాణ ఎక్సైజ్ శాఖ ఉందని తెలుస్తోంది. ఏపీలో ఈనెల 26వ తేదీ తర్వాత మద్యం ధరల్లో మార్పులు వచ్చే అవకాశం ఉందని సమాచారం.

షణ్ముఖ వెలుగు
ePaper www.shanmukhavelugu.com
3 | 23.10.24 బుధవారం



మాగుంట కంపెనీలో సిఐడి అధికారులు ఆకస్మిక తనిఖీ

4

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు · తెలుగు దినపత్రిక
ప్రకాశం

# అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం



- సభ్యులు కోరిన విధంగా ప్రతి మండలంలో సదరన్ క్యాంపులు
- అర్హత కలిగిన వారికి కొత్త పింఛన్లు మంజూరు
- భారీ వర్షాలకు అంటు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- జెడ్పీ సమావేశంలో రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజయ స్వామి
- మంత్రుల దృష్టికి పలు సమస్య తీసుకువచ్చిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, అక్టోబర్ 22)

రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవి కుమార్ , డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజయ స్వామి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, ఒంగోలు, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, దర్శి, కందుకూరు ఎమ్మెల్యేలు దామాచర్ల జనార్ధనరావు, కందుల నారాయణరెడ్డి, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వ్యవసాయ, ఉద్యానశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, గృహ నిర్మాణశాఖ, విద్యుత్‌శాఖ తదితర శాఖలకు సంబంధించిన అజెండా అంశాల పై చర్చించగా, పలువురు జెడ్పీటీసీ, ఎంపీపీలు పలు సమస్యలను మంత్రులు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వెంకాయమ్మ అధ్యక్షతన జరిగిన జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వ్యవసాయ, ఉద్యానశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, గృహ నిర్మాణశాఖ, విద్యుత్‌శాఖ తదితర శాఖలకు సంబంధించి అనేక అంశాల పై శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, జడ్పిటిసి, ఎంపిపి సభ్యులు పలు సమస్యలను ప్రస్తావించడం జరిగిందని మంత్రి తెలిపారు. సభ్యులు ప్రస్తావించిన సమస్యలన్నింటినీ పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని మంత్రి తెలిపారు. అర్హత కలిగిన ప్రతి పేద వానికి సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలన చేసి సంక్షేమ ఫలాలు నిజమైన లబ్ధిదారునికి అందేలా పని చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని మంత్రి తెలిపారు. పారదర్శకంగా ఇసుక ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా




రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజయస్వామి మాట్లాడుతూ ఈ రోజు జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వ్యవసాయ, ఉద్యాన శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, గృహ నిర్మాణశాఖ, విద్యుత్‌శాఖలకు సంబంధించి అమలు జరుగుచున్న కార్యక్రమాల అమలు పై చర్చించడం జరిగిందన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా అంటు వ్యాధులు ప్రబల కుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అలాగే వ్యవసాయశాఖకు సంబంధించి భారీ వర్షాల కారణంగా నష్ట పోయిన పంట వివరాలను క్షేత్ర స్థాయిలో అంచనాలు తయారు చేయడం, రైతాంగానికి అవసరమైన ఎరువులు సలహాలు సూచనలు ఇవ్వడం చేపట్టాలని వ్యవసాయశాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని మంత్రి తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ పై సమీక్షిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు శాతం పెరిగేలా, మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. అలాగే ప్రవేటు బ్లడ్ బ్యాంకుల నుండి ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన బ్లడ్ అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. గ్రామాలా అభివృద్దే లక్ష్యంతో ఉపాధి హామీ పథకం ద్వారా అవసరమైన పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల కాలంతో 200 కోట్ల రూపాయలకు పైగా సీసీ రోడ్లు, సైడు కాలువలు, క్యాటిల్ షెడ్స్ తదితర పనులను పెద్దఎత్తున చేపట్టడం జరిగిందన్నారు. సభ్యులు కోరిన విధంగా ప్రతి మండలంలో సదరన్ క్యాంపులు ఏర్పాటు చేసి అర్హులైన ప్రతిఒక్కరికీ మెడికల్ సర్టిఫికెట్స్ జారిచేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. గ్రామ సభలు నిర్వహించి అర్హత కలిగిన వారికి కొత్త పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

**ఉపాధి పథకం కింద పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలి**
**ఎమ్మెల్సీ శ్రీకాంత్**

ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ, 2014-19 మధ్య కాలంలో ఉపాధి హామీ పథకం కింద చాల వరకు పాఠశాలల్లో క్రీడా మైదానాలకు లేవలింగ్ పనులు అలాగే చెరువుల పూడిక తీత పనులు చేపట్టి ఆ మట్టితో రైతుల పొలాల్లో లేవలింగ్ పనులు చేపట్టడం జరిగిందని, నేడు అదే విధంగా ఉపాధి పథకం కింద పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటే రైతులకు ఉపయోగంగా ఉంటుందని మంత్రుల దృష్టికి తీసుకు వచ్చారు.

**పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి**
**ఎమ్మెల్యే దామచర్ల**



ఒంగోలు ఎమ్మెల్యే దామాచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన అంగన్ వాడీ భవనాలు, సైడు డ్రైన్స్ నిర్మాణాలకు సంబంధించి పెండింగ్ లో వున్న బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుందని మంత్రుల దృష్టికి తీసుకు వచ్చారు.

**విలీనమైన పంచాయతీల్లో ఉపాధి కల్పించాలి**
**కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి**



కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ ఇరిగేషన్ కెనాల్స్‌లో జంగిల్ క్లియరెన్స్ చేయడంతో పాటు నగర పంచాయాతీల్లో విలీనమైన పంచాయతీల్లో ప్రజలకు ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని సమావేశం దృష్టికి తీసుకు వచ్చారు. కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్ ఉందని, అయితే డ్రైవర్ లేరని డ్రైవర్ నియామకం చేపట్టాలన్నారు.

(తరువాయి 4లో...)

# రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రజలకు మరింత అవగాహన పెంచాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 22)

రోడ్డు ప్రమాదాల నివారణకు వాటి నిర్మాణాలలో ప్రమాణాలు పాటించడంతోపాటు వాహనదారులకు అవగాహన కల్పించడంపై మరింత దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. మంగళవారం ఆమె అధ్యక్షతన ప్రకాశం భవనంలో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జరిగింది. ఇటీవల కాలంలో జరిగిన రోడ్డు ప్రమాదాలు, బ్లాక్ స్పాట్స్, రహదారుల ఆక్రమణ తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. శింగరాయకొండ వద్ద 16వ నెంబరు జాతీయ రహదారిపై విమానాల ఎమర్జెన్సీ ల్యాండింగ్ కోసం నిర్మించిన స్ట్రెచ్ అధికంగా ప్రమాదాలు జరుగుతుండడంపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఇక్కడ శాశ్వత ప్రాతిపదికన లైటింగ్, ఇతర ఏర్పాట్లు చేయడానికి విమానయాన శాఖ నుంచి ప్రత్యేక అనుమతులు తీసుకోవాల్సి ఉందని అధికారులు చెప్పగా, ప్రమాదాల నివారణకు ఆ స్ట్రెచ్లో ప్రత్యామ్నాయంగా వాటర్ బ్యారికేడ్స్, రేడియం స్టిక్కర్లు, ఇల్యుమినేషన్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆమె ఆదేశించారు. ఇతర రహదారులలోనూ డివైడర్లను సక్రమంగా ఏర్పాటు చేయాలని, వీధి వ్యాపారులు రహదారులను ఆక్రమించకుండా చూడాలని అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. జాతీయ రహదారులలోకి కలుస్తున్న సర్వీసు రోడ్లలో అవసరమైన స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలని, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు పోలీసులు, వైద్యులు, ఇతర అధికారులు ఐ-ర్యాడ్ యాప్ను సమర్థంగా వినియోగించుకోవాలని ఆమె సూచించారు. రోడ్లపైకి ఆవులు, ఇతర పశువులను వదులుతున్న యజమానులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ విషయంలో మున్సిపాలిటీ, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని ఆమె చెప్పారు. మద్రిచెట్లపాలెం నుంచి చీమకుర్తి వరకు దెబ్బతిన్న రహదారికి తక్షణమే మరమ్మతులు చేపట్టడానికి క్వారీల యజమానుల సహాయం తీసుకోవాలని ఆర్ అండ్ బి., గనుల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఏ.ఎస్.పి. నాగేశ్వరరావు, డి.టి.సి. ఆర్. సుశీల, జి.జి. హెచ్. సూపరింటెండెంట్ దుర్గాదేవి, ఆర్ అండ్ బి. ఎస్.ఈ. దేవానందం, డి.ఎం. హెచ్.ఓ. సురేష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక అధికారి బేబీరాణి, ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. ఒంగోలు డిపో మేనేజర్ శ్రీనివాసరావు, రవాణా శాఖ సి.ఐ.లు, మున్సిపల్ అధికారులు, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



# గత ప్రభుత్వ వైఫల్యాలతో విద్యుత్ భారం ప్రజలపై పడింది

## రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 22)

గత ప్రభుత్వ వైఫల్యాల కారణంగానే విద్యుత్ భారాలు ప్రజలపై పడ్డాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 2014 నుండి 19 వరకు మిగులు విద్యుత్తును ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉంచితే, తర్వాత వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు విద్యుత్ని ఇచ్చి ప్రజలపై విద్యుత్ బారాలు మోపారని 1100 కోట్ల రూపాయలు ఇవ్వకుండా ఉన్నారని అన్నారు. మరల కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎనర్జీ పై ప్రత్యేక దృష్టి పెట్టి 100 మెగావాట్లు విద్యుత్తును మిగులు ఉంచేందుకు (తరువాయి 4లో...)

# అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం












### పెద్ద ఎత్తున చెక్ డ్యాంల నిర్మాణాలు చేపట్టాలి
### మార్కాపురం ఎమ్మెల్యే కందుల



మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతంలో భూగర్భ జలాల మట్టం గణనీయంగా తగ్గిపోయాయని, భూగర్భ జలాల మట్టం పెరిగేలా నీటి సంరక్షణ కు పెద్ద ఎత్తున చెక్ డ్యాం ల నిర్మాణాలు చేపట్టాలని, చేపట్టిన చెక్ డ్యాం ల పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బ తిన్న ప్రతి ఏకరాన్ని పరిశీలించి నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

### రైతులకు అవసరమైన ఎరువులు అందించేలా చర్యలు చేపట్టాలి
### కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వర రావు మాట్లాడుతూ, రైతులకు అవసరమైన ఎరువులను సకాలంలో అందించేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

### ప్రభుత్వాసుపత్రి, రోగుల ఇబ్బందులు తొలగించండి
### గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి



చిన్నపాటి వర్షానికి నూతనంగా నిర్మించిన గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రి లీక్ అవుతుందని దీంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సమావేశం దృష్టికి తెచ్చారు. నాణ్యత లోపంతో గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్ ఆసుపత్రి నిర్మాణం చేపట్టారన్నారు. సదరు కాంట్రాకర్ పై అధికారులు చర్యలు తీసుకోవాలని, అదే కాంట్రాక్టర్‌తో ఆసుపత్రి మరమ్మతులు చేపట్టాలని కోరారు. కలెక్టర్ కుడా ఆసుపత్రిని సందర్శించారని, అయినా ఎటువంటి మార్పు లేదన్నారు. గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్సుకి కొత్తగా డ్రైవర్ కేటాయించాలన్నారు. ప్రస్తుత అంబులెన్సు డ్రైవర్ రెండు నెలలో రిటర్డ్ అవుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో బ్లెడ్ కొరత ఉంది. అధికారులు దృష్టి సారించి ఆసుపత్రిలో బ్లెడ్ నిల్వలు పెంచాలన్నారు. మరో మత్తు డాక్టర్‌ని గిద్దలూరు ఆసుపత్రికి కేటాయించాలని, ఆసుపత్రిలో డాక్టర్స్ కొరత ఉందని, డిప్యుటీషన్ వెళ్లిన డాక్టర్స్ మళ్ళీ గిద్దలూరులో విధులు నిర్వహించే విధంగా అధికారులు చూడాలని ఆయన కోరారు.

### దర్శి నియోజక వర్గంలో పంట నష్టం అంచనాలు రూపొందించాలి
### దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి



దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దర్శి నియోజక వర్గంలో పంటలు దెబ్బ తిన్నాయని, ఏ ఒక్క రైతు నష్ట పోకుండా నష్టం అంచనాలను రూపొందించాలని కోరారు. తొలుత ఇటీవల మరణించిన గుడ్లూరు జడ్పీటిసి సభ్యులు కె బాపిరెడ్డి మృతి పట్ల సమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఇఓ చిరంజీవి, డ్వామా, డిఆర్‌డిఏ, వ్యవసాయ, వైద్య ఆరోగ్యశాఖ, గృహ నిర్మాణ, విద్యుత్‌శాఖలకు సంబంధించి ప్రకాశం, నెల్లూరు, బాపట్ల జిల్లాలకు చెందిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వ వైఫల్యాలతో విద్యుత్ భారం ప్రజలపై పడింది

ప్రయత్నం చేస్తున్నామని అది సాధ్యమైద్దని అన్నారు. గత ప్రభుత్వంలో శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతున్నాయని వాటిని గాడిలో పెట్టేందుకు గత మూడు నెలల నుంచి విసృతంగా ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. అధికారం కోల్పోయిన తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు ఏదో ఒకటి మాట్లాడాలని మాట్లాడుతున్నారు తప్ప వేరేదేమీ లేదని శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఎలాంటి సంఘటన జరిగిన, కఠినంగా శిక్షలు పడతాయని తెలిపారు .ఈ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, దామచర్ల జనార్ధన్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఉన్నారు.

## మాగుంట కంపెనీలో సిఐడి అధికారులు ఆకస్మిక తనిఖీ

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, అక్టోబర్ 22)

మండలంలోని పాత సింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పెరల్ డిస్టలరీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో మంగళవారం నాడు రాష్ట్ర సిఐడి అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అయితే ఈ నేపథ్యంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గత వైసిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తయారైన మద్యం బ్రాండ్లపై రాష్ట్రములోని సుమారు 19 కంపెనీలపై ఆకస్మికంగా దాడులు చేసి గత ప్రభుత్వంలో తయారైన మద్యం విక్రయాలపై జరిగిన అవకతవకలపై రికార్డులు పరిశీలించవలసిందిగా అమరావతి పెద్దలు ఆదేశాల మేరకు మంగళవారం నాడు సిఐడి అధికారులు మాగుంట కంపెనీలో దాడులు నిర్వహించారని సమాచారం.

## సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి

మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 22)

కనిగిరి మున్సిపాలిటీలో ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందువల్ల వాతావరణ మార్పులతో సేజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని ఇందిరా కాలనీలో మంగళవారం డ్రైడే కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బందితో కలిసి మున్సిపల్ చైర్మన్ పర్యటించి వ్యాధుల పట్ల స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఇళ్ళల్లో మరియు పరిసర ప్రాంతాలలో మీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీరు నిల్వ ఉండడం వల్ల దోమల లార్వా వృద్ధి చెంది దోమలు వ్యాప్తి చెందుతాయి అన్నారు. దమ్ము కాటు వల్ల డెంగీ,మలేరియా వంటి వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రైనేజీ కాలువల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరిచి శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని సచివాలయ సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఇందిరా కాలనీలోని లోతట్టు నివాసాల్లో వర్షపు నీరు చెరుతూ ఇబ్బందులు పడుతున్న వారిని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ వర్షాల వల్ల ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోఅరుణోదర్, డాక్టర్ నాయబ్ రసూల్, సానిటరీ కార్యదర్శి రహంతుల్లా, మేస్త్రి సుధాకర్, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

### లేదంటే కఠిన చర్యలు

### రౌడీ షీటర్లకు ఎస్ఐ కె మాధవరావు వార్నింగ్



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, అక్టోబర్ 22)

పోలీస్ స్టేషన్ ఆవరణలో రౌడీ షీటర్లు తమ నేర ప్రవృత్తిని విడనాడి సత్ప్రవర్తనతో మెలగాలని లేదంటే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ కె మాధవరావు హెచ్చరించారు. పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటర్లుకు ఆయన శాంతి భద్రతలకు విగాథం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బెయిల్ పై బయటకు వచ్చి తిరుగుతున్న రౌడీ షీటర్లకు మళ్లీ నేరాలకు పాల్పడితే వారి బెయిలు రద్దయ్యే అవకాశం ఉందని స్పష్టం చేశారు.

## పెళ్లి ఇష్టం లేక ఆత్మహత్యాయత్నం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 22)

తనకు పెద్దలు కుదిర్చిన పెళ్లి ఇష్టం లేక ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలిలో జరిగింది. వివరాల్లోకి వెళ్ళితే కావలి పట్టణంలోని మున్సిపల్ పాఠశాలలో పనిచేస్తున్న ఆ మహిళ పెద్దలు కుదిర్చిన వివాహానికి ఇష్టపడక ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మంగళవారం జరిగింది. ఈమె పెళ్లికి హైదరాబాదులో కుదిరించారు. అందుకు ముహూర్తాలు కూడా పెట్టుకున్నారు. పెద్దల కుదిర్చిన పెళ్లి ఇష్టం లేకపోవడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.

## కంభం రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు



(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 22)

కంభం పట్టణంలోని పాలిటెక్నిక్ కాలేజీ సమీపంలో రోడ్డుప్రమాదం జరిగింది. మార్కాపురం నుంచి బైక్ పై కంభం వస్తుండగా మార్గ మధ్యంలో గేదె అడ్డురావడంతో అదుపుతప్పి గేదెను ఢీ కొట్టిన ప్రమాదంలో చిన్న మల్లయ్య అనే యువకుడికి తీవ్రగాయలు అయ్యాయి. స్పృహ కోల్పోయిన యువకుడిని చూసి స్థానికులు వెంటనే అంబులెన్సుకి ఫోన్ చేసి అతడిని కంభం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. ఆసుపత్రి చేరుకున్న పోలీసులు గాయపడిన యువకుడు పెద్దారవీడు మండలం పుచ్చకాయపల్లికి చెందిన యువకుడిగా గుర్తించారు.

## కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, అక్టోబర్ 22)

టీడీపీ సభ్యత్వంతో ప్రతి ఒక్కరికి భరోసా రూ.5 లక్షల ప్రమాద బీమా టిడిపి ప్రభుత్వం అందిస్తుందని ఎర్రగొండపాలెం ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు అన్నారు. మంగళవారం ఎర్రగొండపాలెం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాట్లాడుతూ యర్రగొండపాలెం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఈ నెల 26 నుండి జరగబోయే సభ్యత్వ నమోదు డ్రైవ్ గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్ మాబు బూత్, యూనిట్, క్లస్టర్ ఇంచార్జ్ లకు సభ్యత్వ నమోదు, లాభాలపై అవగాహన కల్పించారు.ఎరిక్షన్ బాబు. 100 రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే 5 లక్షల రూపాయల ప్రమాద బీమా వర్తిస్తుందని, అలాగే 10 వేల రూపాయలను మట్టి ఖర్చుల కింద తెలుగుదేశం పార్టీ అందిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త వారి కుటుంబ సభ్యులకు ఈ సభ్యత్వం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.కార్యక్రమంలో 5 మండలాల టీడీపీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి,వలరాజు, మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ నాగేశ్వరరావు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు,టీడీపీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 25న ఉచిత వినికిడి యంత్రాలు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 22)

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్, డాక్టర్ భగీరధి యన్.సి.డి నోడల్ అధికారి జిల్లా వైద్య ,ఆరోగ్యశాఖవారి ఆధ్వర్యములో , స్వచ్చంద సంస్థల ద్వారా రాష్ట్రీయ బాల స్వాస్త కార్యక్రమం (ఆర్.బి.ఎస్.కె) , దీన దయాళ్ శ్రవణ ఫౌండేషన్ ద్వారా జిల్లాలో వినికిడి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచిత వినికిడి యంత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లాలోని ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రి (క్యాజువాలిటీ మిద్దిమీద ) నందు గల జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రంలో ఈ నెల 25వ తేదీ శుక్రవారం నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో ఉచిత వినికిడి యంత్రాలు అవసరమైన వారికి ఉచితంగా ఇవ్వబడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారు తప్పనిసరిగా ఇవి తీసుకొని రావాలన్నారు. రేషన్ కార్డు జీరాక్స్ కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్ కాపి, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, గతంలో వినికిడి పరీక్ష చేయుంచుకున్న వారు వారి రిపోర్ట్స్ తీసుకొని రావాలన్నారు. 4 రకాల పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ ఉచిత వినికిడి యంత్రాలు కావాల్సిన వారు ముందుగా మీ ఈ క్రింద చూచించబడిన నంబర్స్‌కి ఉదయం 9 గం నుంచి సాయంత్రం 4 గం మధ్యలో ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోవాలన్నారు. డిఇఐసి, ఒంగోలు 08592 223355, రాము 9959286963, చాంద్ బేగం 9490266602 ను సంప్రదించాలన్నారు.

# బహుజనులారా రామచంద్ర యాదవ్‌ని ముఖ్యమంత్రిని చేద్దాం

## 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 22)**

భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్‌కి ఒక్కసారి ముఖ్యమంత్రి అవకాశం ఇవ్వండి ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధిలో ఎలా ముందుంటుందో చేసి చూపిస్తాడని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు విలేకరుల సమావేశంలో అన్నారు. 78 సంవత్సరాలుగా రాజకీయంగా దగాపడ్డ ఓ బహు జనులారా ఒక్కసారి ఆలోచించండి. నిజమైన స్వాతంత్రం మనకి రావాలి అంటే రామచంద్ర యాదవ్ ముఖ్యమంత్రి అయితేనే మనకు నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు అని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు పెద్ద పీట వేసామని చెబుతారు. తప్ప బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రిని ఎప్పుడైనా చేశారా మూడు నాలుగు శాతంగా ఉన్న కులాలు ఆర్థికంగా సాంఘికంగా రాజకీయంగా లబ్ధి పొందుతూ బహుజనులను తాత్కాలిక పథకాల ఆశ చూపి దగా చేస్తున్నారని అన్నారు. ఈ రాష్ట్ర జనాభాలో 85% గా ఉన్నటువంటి బహుజనులకు రాజ్యాధికారం రావాలని భారత చైతన్య యువజన పార్టీని స్థాపించి బహుజనులకు నిజమైన రాజకీయ స్వాతంత్రాన్ని కల్పించాలని ప్రయత్నం చేస్తున్న రామచంద్ర యాదవ్‌కి బహుజనులు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని అన్నారు. అగ్రకుల



రాజకీయ పార్టీ నాయకులు పైకి శత్రువుల నటిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఉదాహరణకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎన్నో అక్రమాలు చేసినట్లు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు గగ్గోలు పెట్టారు . నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దిరెడ్డిని అతని అక్రమాలను చూస్తూ ఉండటంలో ఆంతర్యం ఏమిటి అని శ్రీనివాసులు సూటిగా ప్రశ్నించారు. సాక్షాదారాలతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై వేల మంది ప్రజలు తమకు అన్యాయం జరిగిందని తమ భూములు అన్యాయంగా స్వాధీనం చేసుకున్నారని ఫిర్యాదులు చేసిన చంద్రబాబు నాయుడు మౌనంగా ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు.

చంద్రబాబు నాయుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జగన్మోహన్‌రెడ్డి అందరూ ఒక గూటి పక్షులే అని బహుజనులు గుర్తించి రానున్న రోజులలో రామచంద్ర యాదవ్‌కి మద్దతు ఇచ్చి ఆత్మగౌరవంగా రాజ్యాధికారాన్ని సాధిద్దాం అని శ్రీనివాసులు బహుజనులకు పిలుపునిచ్చారు. వందల కంపెనీలను తీసుకువచ్చి విద్యార్థి యువజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించగల ఏకైక నాయకుడు రామచంద్ర యాదవ్. ఉద్యోగస్తులకు రాజకీయ ఒత్తిడి లేకుండా చేయొచ్చుగా విధి నిర్వహణ చేసుకునే విధంగా అవకాశం కల్పించగల వ్యక్తి రామచంద్ర యాదవ్ మహిళా ఉద్యోగస్తులకు ప్రత్యేక అవకాశాలు కల్పించగల పార్టీ భారత చైతన్య యువజన పార్టీ ఒకటేనని శ్రీనివాసులు తెలిపారు.

రైతులకు పురుగు మందుల రేట్లు తగ్గించి వడ్లకు గిట్టుబాటు ధర కల్పించగలరు ఇలాంటి ఆలోచనతో ఉన్నటువంటి రామచంద్ర యాదవ్‌ని ముఖ్యమంత్రిని చేసుకోగలిగితే ఈ రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని శ్రీనివాసులు విలేకరుల సమావేశంలో అన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పేదల భద్రతకు సురక్ష బీమా యోజన

## కలెక్టర్ ఆనంద్





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 22)**

కేంద్ర ప్రభుత్వం పేదల భద్రత కోసం అమలుచేస్తున్న ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి బీమా పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అన్నారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లాస్థాయి బ్యాంకర్ల సమితి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం సామాన్య ప్రజలకు సామాజిక భద్రత కల్పించేందుకు అమలు చేస్తున్న ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా వంటి జన సురక్ష బీమా పథకాలపై గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వచ్చే సంవత్సరం జనవరి 15వ తేదీ వరకు ఈ అవగాహన సదస్సులను ముమ్మరంగా నిర్వహించాలన్నారు. అన్ని బ్యాంకుల పరిధిలో ఖాతాదారులకు ఈ పథకాలు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, వార్డు, గ్రామ సచివాలయాల సిబ్బంది ఈ సమాచారాన్ని అందరికి తెలియజేసి సదస్సులకు వచ్చేలా చూడాలన్నారు. ఈ సదస్సుల్లో ఖాతాదారుల పేర్లను నమోదు చేసి అర్హులందరికి ప్రధానమంత్రి బీమా పథకాల ప్రయోజనాన్ని అందించేందుకు బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మెప్మా పిడి, జిల్లా పంచాయతీ అధికారి ఈ కార్యక్రమాలను పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే ఈ సదస్సులకు వచ్చేవారిలో మత్స్యకారులను ఎంపిక చేసి వారికి ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా రుణాలు మంజూరు చేసేందుకు బ్యాంకర్లు ముందుకురావాలని సూచించారు. లీడ్ డిస్ట్రిక్ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్షబీమాకు సంవత్సరానికి రూ.20లు చెల్లిస్తే 2లక్షల ప్రమాద బీమా, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమాకు సంవత్సరానికి రూ.436 చెల్లిస్తే 18 ఏళ్ల నుంచి 50ఏళ్ల లోపు ఎటువంటి మరణం సంభవించినా రూ.2లక్షలు కేంద్ర ప్రభుత్వం ఆ కుటుంబాలకు ఆర్థిక సాయం అందించనున్నట్లు వివరించారు. బ్యాంకర్లందరూ కూడా సమష్టిగా పనిచేసి ఈ పథకాలను సామాన్యులకు చేరువ చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, మెప్మా పిడి రవీంద్ర, మత్స్యశాఖ జెడి నాగేశ్వరరావు, వివిధశాఖల బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# హౌసింగ్ ఉద్యోగులకు శాపాలుగా మారిన వైసీపీ నేతలు

## ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 22)**

సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఫిర్యాదుతో జిల్లా వ్యాప్తంగా హౌసింగ్ శాఖలో జోరుగా విజిలెన్స్ విచారణ జరుగుతుంది. నెల్లూరు వేదాయపాళెంలోని సోమిరెడ్డి నివాసానికి చేరుకున్న సుమారు 200 మందికి పైగా హౌసింగ్ ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తదితర ఉద్యోగులు పేదలకు ఇళ్లు కట్టించేందుకు ఉద్యోగాలు ఇస్తే.. వారికే అన్యాయం జరుగుతుంటే ఏం చేస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. వైసీపీ హయాంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకుల తీవ్ర ఒత్తిళ్లతోనే తప్పులు చేసినట్లు వాపోయిన ఉద్యోగులు అక్రమాలు జరుగుతున్నాయని, తెలిసినా ఏమి చేయలేకపోయామని తెలిపిన హౌసింగ్ శాఖ అధికారులు ఆ రోజే తిరుగుబాటు చేసివుంటే తమకు నేడు ఇలాంటి పరిస్థితి వచ్చివుండేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. పకడ్బందీగా సాగుతున్న విచారణతో వైసీపీ కాంట్రాక్టర్ల అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం రూ.120 కోట్లకు పైగా అవినీతి వెలుగులోకి రాగా, ఒక్క నెల్లూరు, కావలిలోని మెగా లేఅవుట్లలోనే రూ.45 కోట్ల అవినీతి జరిగినట్లు నిర్ధారణ జరిగిందన్నారు. ఇళ్ల కట్టుబడి నాణ్యత విషయంలో విచారణ జరిగితే ఇంకెన్ని కోట్లు అక్రమాలు వెలుగులోకి వస్తాయి, వరిగొండ, వరకవిపూడి, వెంకటాచలం పరిధిలోని కాలనీలను సందర్శించినప్పుడు తాను గుర్తించిన అంశాలను వివరించానన్నారు. నిరుపేదలు నివసించే ఇళ్లను అత్యంత నాసిరకంగా నిర్మిస్తుంటే ఏం చేస్తున్నారని ఉద్యోగులకు ప్రశ్నించారు. తనకు ఉద్యోగులు శత్రువులు కాదని, పేదల ఇళ్లు అంత దారుణంగా ఉండటం చూసి చలించిపోయిన తర్వాతే నేరుగా సీఎం నారా చంద్రబాబు నాయుడికి ఫిర్యాదు చేశానని తెలిపారు. ఎవరి ప్రోద్భలంతో అక్రమాలను చూసీచూడనట్లు ఊరుకున్నారో వారి వివరాలను స్వచ్ఛందంగా వెల్లడించి స్కిల్స్ కాపాడుకోవాలని ఉద్యోగులకు పలు సూచనలు ఇచ్చారు.





# గ్యాస్ సిలిండర్ వినియోగదారులకు భద్రతా సూచనల కార్యక్రమం







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 22)**

గ్యాస్ సిలిండర్ వినియోగదారులు అందరూ కేవైసీని అప్డేట్ చేసుకోవాల్సిన అవసరం గురించి, బేసిక్ సేఫ్టీ చెక్ అప్ చేయించుకోవాల్సిన విధానం గురించి, గ్యాస్ వాడకం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సును పొదిలి వివేకానంద కళాశాలలోని విద్యార్థులకు కరుణ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇండెన్ గ్యాస్ విజయవాడ డివిజన్ సేల్స్ హెడ్ తుతిక భాస్కరరావు, ప్రకాశం జిల్లా సేల్స్ మేనేజర్ దుగ్గినేని భాస్కరరావు, కళాశాల ప్రిన్సిపాల్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో పొదిలి కరుణ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు, జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీ డీలర్లు పాల్గొన్నారు.

# కొండూరు గ్రామానికి కొండూరమ్మ తల్లె దేవత

## - మాకు ఇంకే క్షుద్ర దేవతలు వద్దు - ముక్తకంఠంతో ఖండిస్తున్న కొండూరు గ్రామస్తులు

**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇన్‌ఛార్జి, అక్టోబర్ 22)**

తిరుపతి జిల్లా తడ మండలం, కొండూరు గ్రామంలో నేషనల్ హైవే ఆనుకుని ఉన్న సర్వే నెంబర్ 148 లోని 6.65 సెంట్ల భూమిని అన్యక్రాంతులు రకరకాల దేవతల పేర్లు చెప్పి ఆక్రమించుకుని ఉన్నారని కొండూరు గ్రామస్తులు మీడియా ముఖంగా తెలియజేశారు. మా గ్రామానికి కొండూరమ్మ తల్లె దేవత అని మరే క్షుద్ర పూజల దేవతలు మాకు అవసరం లేదని మా గ్రామ భూమిని ఎవరు ఆక్రమించుకున్న గ్రామస్తులము ఒప్పుకునే ప్రసక్తే లేదని గ్రామస్తులందరూ ముక్తకంఠంతో తమ ఆవేదన వ్యక్తం చేశారు. వాళ్లు ఆక్రమించుకున్న భూమి చుట్టుపక్కల క్షుద్ర పూజలు, చేతబడులు, పూజలు చేసి గ్రామంలోని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని గ్రామస్తులు






తెలిపారు. ఆదివారం సాయంత్రం కొండూరు గ్రామస్తులంతా ఒక్కటై మన కొండూరు గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమి మన అవసరాల కోసమే ఉపయోగించుకోవాలే గాని అన్యక్రాంతులను అక్కడ గుడులు, గోపురాలు కట్టవలసిన అవసరం లేదని, ఆ స్థలాన్ని ఎవరు ఆక్రమించుకున్న గ్రామస్తులుగా మేమందరం వ్యతిరేకిస్తున్నామని గ్రామస్తులంతా కలిసి నిర్ణయం తీసుకున్నారు.

దీని విషయమై సంబంధిత అధికారులు స్పందించి అక్కడ వెలిసిన దొంగ పూజారుల భరతం పట్టి ఆ స్థలంలో వెలిసిన క్షుద్ర పూజల దేవతల కట్టడాలను తొలగించాలని గ్రామస్తులంతా కలిసి అధికారులకు మీడియా ముఖంగా తెలియజేశారు.

# కరేడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 22)**

మండల పరిధిలోని కరేడు2 లో మంగళవారం మండల వ్యవసాయ అధికారిని తిరుమల జ్యోతి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వరి రైతులకు నారు మడి యాజమాన్యం గురుంచి వివారించుట జరిగినది. విత్తనాలు,విత్తన శుద్ధి, కలుపు యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం గురుంచి క్లుప్తముగా వివరించుట జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని తిరుమల జ్యోతి, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నాయకులు మనోహర్ మాదిగ తల్లి అంత్యక్రియలో ఎమ్మార్పీఎస్ కనిగిరి నియోజకవర్గ కో ఇన్‌ఛార్జి జెపి రాజు మాదిగ





**(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, అక్టోబర్ 22)**

ఎమ్మార్పీఎస్ నాయకులు మనోహర్ మాదిగ వారి అమ్మగారి అంత్యక్రియలో ఎమ్మార్పీఎస్ కనిగిరి నియోజకవర్గ కో ఇన్చార్జ్ జెపి రాజు మాదిగ కనిగిరి నియోజకవర్గంలోని వెలిగండ్ల మండలం ఇమ్మడి చెరువు గ్రామం చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు మన్నేపల్లి మనోహర్ (స్టూడియో) తల్లి మన్నేపల్లి విశ్రాంతమ్మ గత కొంతకాలం అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల కాలంలో మరణించడం జరిగింది. వారు అంత్యక్రియలకు ఈరోజు వారి సొంత గ్రామం అయినా ఎగవపల్లిలో జరిగినవి గౌరవనీయులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ తరఫున మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తరపున అంత్యక్రియలో పాల్గొని జేపి రాజు మాదిగ మనోహర్ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటూ ఉద్యమానికి తోడ్పాటు ఇస్తున్న మనోహర్‌కి తల్లి లేని లోటు ఎంతైనా ఉంటుంది. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారని, అలానే మనోహర్ స్టూడియో నడుపుకుంటూ తన పని తాను చేసుకుంటూ జాతి పట్ల అవగాహన కలిగి జాతిని చైతన్య పరచడంలో ఇమ్మడి చెరువు గ్రామం మన మాదిగ జాతి వారిని చైతన్య పరుచుకుంటూ కొన్ని సలహాలు,సూచనలు ఇస్తూ ఉద్యమానికి తోడ్పడుతున్నాడు. ఇటువంటి కుమారుని అందించిన ఆ అమ్మకు మందకృష్ణ మాదిగ తరఫున సామాజిక ఉద్యమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి యద్దనపూడి సాల్మన్ రాజు మాదిగ, టిడిపి వెలిగండ్ల మండలాల మాజీ అధ్యక్షుడు గోన బర్నబాస్ మాదిగ, టిడిపి వెలిగండ్ల మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన వెంకటయ్య మాదిగ, ఇమ్మడి చెరువు ఎమ్మార్పీఎస్ నాయకులు జుట్టుకే జార్జి మాదిగ, పల్లె పోగు యోహాన్ మాదిగ, జుటికే ఏరియా జుట్టుకే సుధా మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ఘనంగా ఆమెకు నివాళులర్పించారు.

# వరద బాధితుల సాయంగా రూ.లక్ష విరాళం అందించిన మండల అధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, అక్టోబర్ 22)**

అమరావతిలోని సిఎం కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును మంగళవారం మండల టీడీపీ అధ్యక్షుడు పి.యుగంధర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి వరద బాదితుల సాయంగా వరదయ్యపాలెం మండలం తరపున రూ.లక్ష విరాళం అందించారు. మానవత్వంతో స్పందించి సాయం చేసిన యుగంధర్‌రెడ్డిని చంద్రబాబు నాయుడు అభినందించారు. అనంతరం నియోజకవర్గంలోని పలు సమస్యలని సిఎం దృష్టికి తీసుకు వెళ్లి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం అందించారు. అదేవిధంగా నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వ నమోదును చురుగ్గా చేపట్టి పార్టీ బలోపేతంకు కృషి చేయాలని చంద్రబాబు యుగంధర్‌రెడ్డిని కోరారు. ఆయన వెంట సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

# బద్వీడు చెర్లోపల్లి గ్రామ పంచాయతీలో ఆధార్ సెంటర్

**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, అక్టోబర్ 22)**

మండలంలోని బద్వీడుచెర్లోపల్లి గ్రామ సచివాలయంలో ఆధార్ సెంటర్ మంగళవారం నుంచి ప్రారంభించారని పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి తెలిపారు. గ్రామంలో మండలంలో ఎవరికైనా ఆధార్ లో పేర్లు, డేట్ ఆఫ్ బర్త్, చేర్పులు, మార్పులు తప్పు ఉన్న లేక ఇంటి పేర్లు, ఆడపిల్లలు ఇంటిపేర్లు మార్చే దానికోసం బి చెర్లోపల్లిలో ఆధార్ సెంటర్ మొదలైంది. ప్రతి ఒక్కరూ వచ్చి వినియోగించుకోవలసిందిగా కోరారు.

# హత్య, అత్యాచారం, బలవన్మరణం, మంత్లీ పెన్షన్ కేసులకు కూడా చాలదీ రిలీఫ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 22)

## ప్రకాశం జిల్లాకు రూ.55.60 లక్షలు 2022లో కేసులకు కూడా చాలని రిలీఫ్ దళిత నేత నీలం నాగేంద్ర రావు

రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద నమోదైన కేసుల్లో బాధితులకు 50 కోట్ల రూపయలు చెల్లించాల్సి ఉండగా, కూటమి ప్రభుత్వం కేవలం 5 కోట్ల రూపాయలు విడుదల చేసి చేతులు దులుపుకుందని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఒంగోలులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగేంద్ర మాట్లాడారు. ఎన్నికల కారణంగా ఎస్సీ ఎస్టీ కేసుల్లో 9 నెలలుగా రిలీఫ్ గ్రాంటు రాలేదన్నారు. నిజానికి ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితులకు ఏడు రోజుల్లో రిలీఫ్ ఇవ్వాల్సి ఉందన్నారు. అయితే మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రభుత్వం ఏర్పడి 5 నెలలవుతున్నా, ఎస్సీ ఎస్టీల రిలీఫ్ బిల్లుల మంజూరు చేయలేదన్నారు. తాను, మరికొందరు దళిత నాయకులు ఫైనాన్స్ సెక్రటరీ పీయూష్ కుమార్ ని, చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రటరీ కన్నబాబుని సెక్రటేరియట్లో కలిసి, ఎస్సీ ఎస్టీ కేసుల రిలీఫ్ బిల్లుల క్లియరెన్స్ కు నిధులు మంజూరు చేయాలని కోరామన్నారు. రాష్ట్రంలో 50 కోట్ల రూపాయలు అవసరత ఉందని, మొదటగా 50 శాతం నిధులు అంటే 25 కోట్లు విడుదల చేస్తామని ఫైనాన్సు సెక్రటరీ పియుష్ కుమార్ హామీ ఇచ్చారన్నారు. కానీ కేవలం 10 శాతం నిధుల్ని మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని నాగేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీలు హత్య, అత్యాచారం, బలవన్మరణంకు గురైతే హతుల, మృతుల కుటుంబ సభ్యులకు, బాధితులకు ఒక్కొక్కరికి 8 లక్షల 25 వేల రూపాయల రిలీఫ్ ఇవ్వాల్సి ఉందన్నారు. పల్నాడు జిల్లాకు కేవలం 5.41 లక్షల రూపాయలు మాత్రమే కేటాయించారని, ఈ మొత్తంతో ఏ ఒక్క (హత్య, అత్యాచారం, బలవన్మరణం) కేసులో కూడా రిలీఫ్ ఇచ్చే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో సత్యసాయి జిల్లాకు అత్యధికంగా 75.30 లక్షలు, అత్యల్పంగా పల్నాడు జిల్లాకు 5.41 లక్షలు మంజూరు చేశారన్నారు.

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సొంత జిల్లా ప్రకాశంకు ఐదు కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా, కేవలం 55.60 లక్షలు మాత్రమే మంజూరు చేశారన్నారు. బాపట్ల జిల్లాకు 26 లక్షలు శాంక్షన్ అయిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి 5 నెలలు గడిచినా, ముఖ్యమంత్రి అధ్యక్షతన ఎస్సీ ఎస్టీ స్టేట్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరగలేదన్నారు. ఒక ప్రకాశం జిల్లాకే ఇవ్వాల్సిన అయిదు కోట్ల రూపాయలను రాష్ట్రం మొత్తానికి సర్దుబాటు చేశారన్నారు. ప్రకాశం జిల్లాకు ఇచ్చిన డబ్బులతో 2022 లో నమోదైన మొత్తం కేసులకు కూడా రిలీఫ్ సర్దుబాటు చేసే పరిస్థితి లేదన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు ఇచ్చే రిలీఫ్లో 50 శాతం నిధుల్ని కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం మిగిలిన 50 శాతం నిధులు ఇస్తే సరిపోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రిలీఫ్ నిధులు మంజూరు చేసినా, ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన నిధులు కావడంతో కూటమి ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు ఇవ్వాల్సిన 45 కోట్ల రూపాయల నిధుల్ని వెంటనే విడుదల చేయాలని నీలం నాగేంద్రరావు కోరారు.

# అభివృద్ధి ప్రాజెక్టులలకు భూసేకరణ విషయంలో త్వరితగతిన చర్యలు

## జాయింట్ కలెక్టర్ కార్తీక్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 22)

జిల్లాలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల భూసేకరణ విషయంలో త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ రెవిన్యూ అధికారులను



ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల కింద భూసేకరణ విషయమై జాయింట్ కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లోని ఎన్ హెచ్ఎఐ, రైల్వే, ఆర్ఓబిలు, ఆర్అండ్బి రోడ్లు, ఎపిఐఐసి, మెగా ఇండస్ట్రియల్ హాబ్ మొదలైన ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా అవార్డు చేసిన భూములకు సంబంధించి పొజిషన్ పూర్తయి, చెల్లింపులు జరగని వారి విషయంలో ఎన్ హెచ్ యాక్ట్లోని సెక్షన్ 3లోని నిబంధనల ప్రకారం వారికి నోటీసులు అందజేసి ఆయా మొత్తాలను సివిల్ కోర్టులో డిపాజిట్ చేయాలన్నారు. అదే విధంగా ఇతర ప్రాజెక్టుల విషయంలో ఎల్ ఏ యాక్ట్ ప్రకారం సంబంధిత అథారిటీ ట్రిబ్యునల్లో డిపాజిట్ చేయాలన్నారు. జిల్లాలో రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి కొన్నిచోట్ల మ్యుటేషన్స్ పెండింగ్లో ఉన్నట్లుగా గుర్తించామన్నారు. అవార్డు అయ్యాక, చెల్లింపులు చేసిన తర్వాత మ్యుటేషన్స్ కూడా పూర్తిచేస్తేనే ఆయా భూములను సంబంధిత ప్రాజెక్టు వారికి పూర్తి స్థాయిలో అందజేసినట్లు అవుతుందన్నారు. కావున వివిధ ప్రాజెక్టుల భూసేకరణ పనులు పూర్తిచేసి ఆయా ప్రాజెక్టుల పనులు పురోగతి సాధించేందుకు రెవెన్యూ డివిజనల్ అధికారులు కృషి చేయాలన్నారు. ఇందుకు రోజువారీ సమీక్షలు తప్పనిసరి అన్నారు. ఈ సమావేశంలో నెల్లూరు, ఆత్మకూరు ఆర్డీఓలు నాగ సంతోష్, అనూష, పావని, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, వివిధ ప్రాజెక్టుల అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# పాలసీదారులపై జీఎస్టీని ఎత్తివేయాలి

## ఎల్ఐసి కార్పొరేషన్ తీరుపై ఏజెంట్ల ఆందోళన



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్ఛార్జి, అక్టోబర్ 22)

ఎల్ఐసి కార్పొరేషన్ అవలంభిస్తున్న తీరుపై మార్కాపురం ఎల్ఐసి ఏజెంట్లు మంగళవారం ఎల్ఐసి కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. లీయాఫి,ఏజెంట్లు అధ్యక్షుడు ఏవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆల్ ఇండియా డి ఆర్ పి , డివిజనల్ కమిటీ నిర్ణయం మేరకు నిరసన ఆందోళన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఎల్ఐసి కార్పొరేషన్ అక్టోబర్ 1వ తేదీ నుండి ఏజెంట్లు కమిషన్ను తగ్గించడానికి నిరసిస్తూ, క్లబ్ బ్యాక్ కమిషన్ని విరమించుకోవాలని వారు కోరారు. పాలసీదారులపై జీఎస్టీని ఎత్తివేయాలని, పాలసీదారులకు బోనస్ను పెంచాలని, గ్రామీణ ప్రాంతాల వారికి అనుకూలంగా ఉండే విధంగా కనీస బీమా మొత్తాన్ని లక్ష రూపాయల పాలసీ ఉంచాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎం సి హెచ్ అల్లూరయ్య మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుండి ఐదు గంటల వరకు నిరవధిక ఆందోళన కార్యక్రమం నిర్వహించుటకు నిర్ణయించడమైనదని తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమంలో లీయాపి గౌరవ అధ్యక్షులు కేబీవీఎస్ సుబ్రహ్మణ్యం, ఇమాం సాహెబ్, ఆంజనేయులు కొండ తిరుపతిరెడ్డి కెవి సుబ్బారావు సిహెచ్ వెంకటేశ్వర్లు ఎం శంకరయ్య డి.గోవిందరెడ్డి, జె.వెంకటేశ్వర్లు , ఆర్ తిరుపతయ్య, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ జాతీయ స్థాయి ప్రతిభ పోటీ పరీక్ష

## డిసెంబర్ 6 నుంచి 13 వరకు నిర్వహణ

### కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ అడ్మిషన్స్ విభాగం డైరెక్టర్ డాక్టర్ జె శ్రీనివాసరావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 22)

కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్లలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికై జాతీయ స్థాయిలో ప్రతిభ పరీక్షని డిసెంబరు 6 నుంచి 13 వరకు నిర్వహిస్తున్నట్లు కేఎల్ డీమ్డ్ యూనివర్సిటి అడ్మిషన్స్ విభాగం డైరెక్టర్ డాక్టర్ జె శ్రీనివాసరావు తెలిపారు. మంళవారం ఒంగోలు శ్రీచైతన్య కళాశాల ఆవరణలో పోటీ పరీక్షకు సంబందించిన పోస్టర్ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జరిగే ఈ పరీక్షలో ప్రతిభావంతులైన విద్యార్థులకు 100 కోట్ల రూపాయల మేర మెరిట్ స్కాలర్ షిప్స్ అందజే యనున్నట్లు వివరించారు. అదేవిధంగా కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయములో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మౌలిక వసతులు కల్పిస్తున్నామని, ప్రపంచంలోని అనేక ప్రముఖ విశ్వవిద్యాలయాలతో ఒప్పందం చేసుకొని అత్యుత్తమ విద్యను అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల్లో నైపుణ్యాలలో, అభివృద్ధి చేస్తూ 100% క్యాంపస్ ప్లేస్మెంట్స్ కోసం ప్రత్యేక కార్యచరణ అమలు చేస్తున్నామని, ప్రస్తుత విద్యా సంవత్సరంలో జాతీయ, అంతర్జాతీయ కంపెనీలలో తమ విద్యార్ధులు 4600 లకు పైగా ప్రీ క్యాంపస్ ప్లేస్మెంట్స్ ఆఫర్ పొందారని వారిలో సంవత్సరానికి 40 లక్షల నుండి 58 లక్షల వరకు అత్యధిక వేతనాలు పొందిన వారు కూడా ఉన్నారని చెప్పారు. అంతే కాకుండా కేఎల్ డీమ్డ్ యూనివర్సిటి సొంత పరిజ్ఞానంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన చిన తరహా ఉపగ్రహం (కేఎల్ శాటిలైట్) గత సెప్టెంబరు మాసము 27వ తేదిన భూమి నుండి సుమారు 35 కి.మీ ఎత్తు వరకు వాతావరణంలో వస్తున్న మార్పులను పర్యవేక్షిస్తూ పరిశోధన చేయటానికి కేఎల్ శాటిలైట్ ఉపగ్రహాన్ని ఆకాశంలోనికి పంపించి విద్యార్థులు విజయం సాధించినారని అడ్మిషన్ విభాగం డైరెక్టరు డాక్టర్ జె. శ్రీనివాసరావు తెలిపారు. ఈ విద్యా సంవత్సరములో కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ 4వ సంవత్సరం మొదటి సెమిస్టరు చదువుతున్న విద్యార్థిని 58 లక్షల రూపాయల వార్షిక ప్యాకేజీకి ఎంపిక అయిందని అలాగే ఇంజనీరింగ్ పూర్తి చేసుకున్న 7గురు విద్యార్థులు 7గురు అమెరికాకు చెందిన అంతర్జాతీయ కంపెనీ నూటానిక్స్ లో 58.57లక్షల వార్షిక ప్యాకేజిలతో కూడిన ఉద్యోగాలకు ఎంపికైనారని తెలిపారు. ఈ కార్యక్రమములో ఆంధ్రప్రదేశ్ కర్ణాటక కేఎల్ డీమ్డ్ యూనివర్సిటి జోనల్ హెడ్ బి శివరామకృష్ణ, చైతన్య కళాశాల డీన్ రామకృష్ణ, ప్రిన్సిపల్స్ వెంకయ్య, రామాంజనేయులు, శ్రీధర్, రామిరెడ్డి, కేఎల్ డీమ్డ్ యూనివర్సిటి ప్రకాశం, నెల్లూరు జిల్లా మేనేజర్ రాంబాబు, ఆంజనేయ వరప్రసాదరావు, ఆర్ శేఖర్ బాబు, కళ్యాణ్, ఏ మస్తాన్ వలి, కేఎల్ డీమ్డ్ యూనివర్సిటి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

## ఉద్యోగ కార్మిక ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ డిమాండ్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్ఛార్జి, అక్టోబర్ 22)

ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్క్లబ్ నందు రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, ఎన్జీవో డివిజన్ కార్యదర్శి బి.శ్రీనివాస శాస్త్రి మాట్లాడుతూ కార్మికుల ఉపాధి ఊడగొట్టే చర్యలు మానుకోవాలని తొలగించిన కార్మికులను వెంటనే వీధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆప్కాస్ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఏకపక్షంగా కార్మికులను తొలగించడం అన్యాయమని అన్నారు. 25 సంవత్సరాలుగా మార్కాపురం మున్సిపాలిటీలో ప్రజల కోసం అతి తక్కువ వేతనాలతో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కరోనాలో ప్రజలను ఇళ్లలో ఉంచి వారికి కావలసిన సేవలన్నీ చేయడం జరిగిందని అన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జిల్లా ఓ వీరారెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మా ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వం కార్మికుల కోసం పనిచేసే ప్రభుత్వం అని చెప్పి అధికారంలో వచ్చిన వెంటనే కార్మికులను నిర్దాక్షణంగా ఉన్న ఉపాధిని తొలగించడం బాధాకరం అని అన్నారు. ఏఐటిసయుసి జిల్లా నాయకులు అందే నాసరయ్య మాట్లాడుతూ కార్మిక ప్రభుత్వం అని చెప్పుకుంటూ కార్మికులను తొలగించడం కార్మికులతో మా ప్రభుత్వం మా ఇష్టం అని బెదిరింపులు దిగటాన్ని ఆయన ఖండించారు. ఎంపీజే రాష్ట్ర నాయకులు రజాక్ మాట్లాడుతూ కార్మికులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ మాట్లాడుతూ సాగించలేదని అన్నారు. మున్సిపల్ అధికారుల అధికార పార్టీకి సాగిలాపడే వైఖరిని విడనాడి కార్మికులకు న్యాయం చేయాలని వెంటనే తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లో తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో మున్సిపల్ కార్మికుల న్యాయమైన పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొంటామని ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకుడు నూతలపాటి దేవరాజ్, కేవీపీ నాయకులు రాజు, మెడికల్ రిప్స్ యూనియన్ నాయకులు రాంబాబు నాయకులు, పట్టణ పౌర సంఘాల సమైక్య నాయకులు డి సోమయ్య, ఏఐటిసి నాయకులు ఖాసిం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జెవిబి నాయకులు వై రవికుమార్ డిజైన్స్ లేటు ఒక్క శీను అధ్యక్షులు వెంకటరెడ్డి , డివైఎఫ్ఐ నాయకులు విక్టర్, సిఐటియు జిల్లా కార్యదర్శి డీకం రఫీ, మున్సిపల్ యూనియన్ నాయకులు జి హరి, ఇమాంసా, రమణ, శేషిరెడ్డి, షబ్బీర్, యూసఫ్, ఎస్కె షబ్బీర్, రమణ, కనకయ్య సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మండల అధికారులను కలిసిన రాష్ట ఐటీ సెల్ కన్వీనర్ జీవి రెడ్డి



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, అక్టోబర్ 22)

పెద్దారవీడు మండల ఎమ్మార్వో, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులను బిజెపి రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ జీవీ రెడ్డి మంగళవారం కలిశారు. వారిని దృశ్యాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జీవి రెడ్డి మాట్లాడుతూ మండలంలో పలు సమస్యలు గురించి చర్చించి పరిష్కరించాలని కోరారు. అధికారులు సానుకూలంగా స్పందించి మండల అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. వీరితో బిజెపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పెన్నులు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, అక్టోబర్ 22)

సూళ్లూరుపేట నియోజకవర్గం డాక్టర్ నెలవల విజయశ్రీ జన్మదిన సందర్భంగా చిలమత్తూరు హెచ్డబ్ల్యూ స్కూల్లో ఎమ్మెల్యే సూచనతో పెన్నులు, పెన్సిళ్లు, పలకలు ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే ఆలోచన విధానానికి స్కూల్ విద్యార్థులు, తల్లి దండ్రులు స్కూల్ టీచర్స్ ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చిలమత్తూరు బూత్ కన్వీనర్, టిడిపి తిరుపతి పార్లమెంట్ ఎస్సి సెల్ కార్యదర్శి కల్లూరు శ్రీనివాసులు, స్కూల్ హెడమాస్టర్ స్వరూప రాణి, టీచర్ చిన్నమ్మ పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ




(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, అక్టోబర్ 22)

సూళ్లూరుపేట నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన నలుగురు వ్యక్తులకు మంగళవారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ సిఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. తాతంశెట్టి బుజ్జమ్మ,అల్లం దీపిక, మనుబోలు ధనమ్మ,బల్లి రాజారత్నంలు ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స తీసుకున్నారు. అనంతరం వారు ముఖ్యమంత్రి సహాయానిధికి దరఖాస్తు చేసుకున్నారు. వారికి మంజూరు అయిన మొత్తం 5లక్షల 30వేల 945 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుతోట రమేష్, కొక్కు శంకరయ్య, పసల గంగప్రసాద్, ఏజీ కిషోర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సీజన్లో రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు సిద్ధం చేయాలి

## కలెక్టర్ ఆనంద్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 22)

వ్యవసాయ సీజన్లో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని ఆయన ఛాంబర్లో వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో వ్యవసాయ సీజన్ ప్రారంభం కానున్నందున రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు పురుగుమందులు కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో రైతుల భూములకు సంబంధించి మట్టి నమూనా పరీక్షలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో రైతులు పండించే పంటలకు సంబంధించి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇతర కంపెనీలతో అనుసంధానం చేసుకుని వారికి చేరువ చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాల మేరకు రైతుల భూములకు సంబంధించి ఈక్రాప్ నమోదు చేయాలని ఆయన అధికారులు ఆదేశించారు. జిల్లాలో ప్రధానమంత్రి కిసాన్ పథకం క్రింద రైతులను రిజిస్ట్రేషన్ చేసి వారికి అవసరమైన ఇన్ ఫుట్ సబ్సిడీని పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో అర్హత కలిగిన రైతులందరికీ క్రాప్ కల్టివేషన్ గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉద్యానవన పంటలు ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులు ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం మేరకు ఉద్యానవన పంటలు సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉద్యానవన పంటలను నిల్వ చేసుకోవడానికి కలెక్షన్ సెంటర్లను,రైపనింగ్ సెంటర్లను మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం మేరకు పశువుల షెడ్లను మంజూరు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి సత్యవాణి, పశుసంవర్ధక శాఖ అధికారి రమేష్ నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి,జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి అనిత, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని ముదుసలి మృతి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 22)
మండలంలోని ఎన్‌హెచ్ 16 నందు జేబీ దాబా సమీపంలో రోడ్డు పై భిక్షాటన చేస్తున్న ఓ గుర్తుతెలియని ముసలి వ్యక్తి రోడ్డు దాటుతున్న క్రమంలో ఒంగోలు నుండి కావలి వైపు వెళ్తున్న ఆర్టీసీ ఆర్డినరీ బస్సు వ్యక్తిని ఢీకొట్టింది. దీంతో బలమైన రక్త గాయాలు కావడంతో కావలి ఏరియా హాస్పిటల్‌కు 108 ద్వారా తరలించారు. మార్గమధ్యంలో సదరు గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు. ఎస్ఐ కె అంకమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పేకాటరాయుళ్ల అరెస్ట్



(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, అక్టోబర్ 22)
మండలం చెట్టిచెర్ల గ్రామ సమీపంలో పేకాట శిబిరం పై బేస్తవారిపేట పోలీస్‌లు ఆకస్మిక దాడి చేశారు. ఈ దాడిలో 5 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.2020 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రవీంద్రారెడ్డి తెలిపారు.

# సబ్సిడీపై శనగ విత్తనాలకు పేర్లు నమోదు చేసుకోండి

## వ్యవసాయాధికారి సిహెచ్ వెంకటేష్





(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, అక్టోబర్ 22)
మండలంలోని పప్పు శనగ సాగు చేసేటువంటి రైతులు ముందుగా తమ పేర్లను రైతు సేవా కేంద్రంలోని నమోదు చేసుకోవాలని మర్రిపూడి వ్యవసాయాధికారి సి. హెచ్. వెంకటేష్ తెలిపారు. మర్రిపూడి మండలంలోని కెల్లంపల్లి , గోసుకొండ అగ్రహారం గ్రామాలలో మంగళవారం మండల వ్యవసాయాధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో కంది పంట యొక్క చీడ పీడ నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. అలాగే మండల రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ శనగ విత్తనాలు 25 శాతం రాయితీ పై ఇవ్వటం జరుగుతుంది. రాయితి పోను క్వింటాకు రైతు చెల్లించవలసిన ధర రూ.7050. శనగలు అవసరం అయిన రైతులు మీ యొక్క రైతు సేవా కేంద్రంల యందు రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకొని నగదు చెల్లించిన యడల విత్తనాలు నేరుగా రైతు సేవా కేంద్రం వద్దకు రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అధికారి కృష్ణ, మార్కెటింగ్ శాఖ సిబ్బంది,గ్రామ వ్యవసాయ సహాయకుడు కె వెంకటరామిరెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం

## మార్కాపురం ఏడీఏ బాలాజీ నాయక్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌చార్జి, అక్టోబర్ 22)
వర్షాలకు దెబ్బతిన్న పైర్లను పరిశీలించి, నివేదికలు తయారు చేసి, ప్రభుత్వం ద్వారా రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని మార్కాపురం ఏ.డీ.ఏ బాలాజీ నాయక్ అన్నారు. మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం మండలంలోని జమ్మనపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో ఏ.డీ.ఏ బాలాజీ నాయక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. పొలం పిలుస్తుంది క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ప్రత్తి పంటను పరిశీలించి, గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు రైతులు చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి తెలిపారు. పంట పొలాల యందు నీరు ఉన్నట్లయితే వాటిని తొలగించి, ముఖ్యంగా ప్రత్తి, మిరప వంటి వాటిలో యూరియా 50 కె.జీలు, పోటాష్ 30 కె.జీలు వేసుకోవాలని తెలిపారు. వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతిన్న పంట పొలాల యొక్క నివేదికలు తయారు చేసి, ప్రభుత్వానికి పంపి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీ.ఏ.యస్ అశ్విని మాట్లాడుతూ ప్రస్తుతం పశువుల యందు వచ్చు వ్యాధులు, వాటి నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు. పశు సంవర్ధక శాఖ ద్వారా అమలవుతున్న పథకాల గురించి తెలిపారు. మార్కాపురంలో అగ్రికల్చర్ ఏఈ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 22)
నేషనల్, స్టేట్ హ్యూమన్ రైట్స్ కమీషన్ యొక్క అసోసియేషన్, అనుబంధ సంస్థల అధికారులమని కాల్స్ చేసే వ్యక్తులపై అప్రమత్తంగా వ్యవహరిస్తే సైబర్ నేరాలకు గురికాకుండా ఉండొచ్చని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు. కొందరు కేటుగాళ్లు హ్యూమన్ రైట్స్ పేరుతో ఫేక్ వెబ్‌సైట్లు, ఫేక్ ఐడి కార్డ్ లు, సోషల్ మీడియా గ్రూపులు సృష్టించి ఇక్కడ మన పర్సనల్ ఇన్ఫర్మేషన్, బ్యాంకు ఖాతా వివరాలు సేకరించి, ఆ సంస్థల అధికారులమని ఫోన్ చేసి ఏదైనా సేవల కోసం లేదా కేసును పరిష్కరించడానికి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేయటం లేదా మీరు ఫలానా తప్పు చేశారని బెదిరించడం, మీ మీద కేసు నమోదు అయిందని వాయిస్, వీడియో కాల్ చేసి ముందుగానే సేకరించిన మీ వివరాలన్ని చెప్పి భయపెడతారని, ఈ కేసు నుండి బయటపడాలంటే కొంత అమౌంట్ ట్రాన్సఫర్ చేయాలని మీకు ఆర్థిక నష్టాన్ని కల్గిస్తారని తెలిపారు. హ్యూమన్ రైట్స్ సంభందించి అసోసియేషన్ కానీ, అనుబంధ సంస్థలు కానీ ఉండవని, ప్రజలు అలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డబ్బులు ట్రాన్సఫర్ చేయమన్నా లేక బ్యాంకు అకౌంట్ డీటెయిల్స్ , ఓటీపీ, ఇతర పర్సనల్ వివరాలు అడిగితే ఇవ్వొద్దని జిల్లా ఎస్పీ సూచించారు. ఏదైనా సమాచారాన్ని నమ్మే ముందు, అది నిజమేనా కాదా నిర్ధారించుకోవాలని, అధికారిక వెబ్‌సైట్లు, విశ్వసనీయ మీడియాను మాత్రమే రిఫరెన్స్ చేయాలని, తెలియని వ్యక్తులకు, వెబ్‌సైట్లకు మీ పర్సనల్ ఇన్ఫర్మేషన్ ఇవ్వరాదని, మీ అన్ని అకౌంట్లకు విభిన్నమైన, స్ట్రాంగ్ పాస్‌వర్డ్స్ ఉపయోగించాలని, అనుమానితమైన ఏదైనా విషయం గమనిస్తే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి లేదా హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చెయ్యాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ సైబర్‌క్రైం.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు. హ్యూమన్ రైట్స్ అనే పవిత్రమైన పదాన్ని దుర్వినియోగం చేసే మోసపూరితమైన వ్యక్తులను గుర్తించి, వారి మోసాలు, కుట్రలను అడ్డుకోవడం మనందరి బాధ్యత అవగాహన, అప్రమత్తతతో ఉండడం ద్వారా మనం సైబర్ నేరాల నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు.

# టీడీపీ శ్రేణుల ఓపికను పరీక్షించొద్దు

## నాంచారమ్మపేటలో 20 ఏళ్ల యువకుడి ప్రాణాలను వైసీపీ బలితీసుకోవడం దుర్మార్గం

## బాధిత కుటుంబానికి అండగా తెలుగుదేశం పార్టీ

## గూడూరు ఏరియా ఆస్పత్రిలో హరిప్రసాద్ భౌతికకాయాన్ని పరిశీలించి నివాళులర్పించిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

## హరిప్రసాద్ భౌతికకాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యేలు పాశం సునీల్ కుమార్, కురుగొండ్ల రామకృష్ణ, నెలవల విజయశ్రీ, తిరుపతి జిల్లా టీడీపీ అధ్యక్షులు నరసింహ యాదవ్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 22)
చిల్లకూరు మండలంలో 20 ఏళ్ల యువకుడి హరిప్రసాద్‌ను బీరు బాటిళ్లలో పెట్రోలు పోసి తగలబెట్టి చంపడం దుర్మార్గమని సర్వేపల్లి ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. మరో ఇద్దరు తీవ్రగాయాలతో చికిత్స పొందుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ కూటమి విజయాన్ని జీర్ణించుకోలేకే వైసీపీ శ్రేణులు ఈ దుర్మార్గాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చున్న పెద్ద మనిషి శాంతి దూతలా శాంతి వచనాలు పలుకుతున్నాడన్నారు. టీడీపీ శ్రేణులు వైసీపీ ఐదేళ్ల పాలనలో నరకం చూశారన్నారు. ఇప్పుడు మళ్లీ మా కార్యకర్తల ప్రాణాలనే బలితీసుకుంటున్నారు . శాంతియుతంగా ఉండాలని, సహనంగా మెలగాలని, వైసీపీ నేతలు చేసిన తప్పులు చేయొద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టీడీపీ శ్రేణులకు పదేపదే చెబుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత పిలుపుతో మా నాయకులు, కార్యకర్తలందరూ ఓపికగా మెలుగుతున్నారు. వైసీపీ నేతల మాదిరిగా అరాచకం సృష్టించాలనే ఉద్దేశంలో మా నాయకులు, కార్యకర్తలు లేరన్నారు. గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్‌ను అరాచక ఆంధ్రప్రదేశ్‌గా మార్చారు..ఇప్పుడు శాంతి వచనాలు చెబుతున్నారు.టీడీపీ శ్రేణుల ఓపిక నశించిపోయేలా వ్యవహరించవద్దని వైసీపీ శ్రేణులను హెచ్చరిస్తున్నా...అతి చేష్టలకు పాల్పడకుండా వళ్లు దగ్గర పెట్టుకుని మెలగండన్నారు. తల్లిదండ్రులకు చేతికంది వచ్చిన బిడ్డను అన్యాయంగా బలితీసుకుంటే ఆ కుటుంబం పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. బాధిత కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ రూ.5 లక్షలు సాయం అందజేస్తున్నారన్నారు. పార్టీ నాయకత్వం తరఫున కూడా ఆదుకుంటామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి తెలిపారు.

# డ్వాక్రా గ్రూపుల నుంచి అధిక వడ్డీ వసూలు చేయడం అన్యాయం

## మెప్మా ఆఫీసు వద్ద డ్వాక్రా గ్రూపు మహిళల ధర్నా




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 22)
డ్వాక్రా గ్రూపుల నుండి అధిక వడ్డీ వసూలు చేయటం అన్యాయమని మహిళలు మెప్మా కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, ఒంగోలు నగర కార్యదర్శి జి ఆదిలక్ష్మి మాట్లాడుతూ మెప్మా అధికారులు డ్వాక్రా గ్రూపుల పట్ల అలసత్వం విడనాడాలి అన్నారు. బ్యాంకుకు గ్రూపుకు మధ్య ఉత్పన్నమవుతున్న సమస్యలను పరిష్కరించడంలో అధికారులు పట్టి పట్టినట్టు వ్యవహరించడం సరికాదన్నారు. యూనియన్ బ్యాంక్ కర్నూల్ రోడ్డు బ్రాంచ్ వారు డ్వాక్రా గ్రూపు మహిళ నుండి గత సంవత్సర కాలంగా గ్రూపు మహిళలకు ఇచ్చిన లోన్‌కి అవసరానికి మించి అధిక వడ్డీ వసూలు చేస్తున్నారని తెలిపారు. అధిక వడ్డీ వసూలు ఆపకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సోమవారం గ్రీవెన్స్‌లో జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేయగా బ్యాంక్ అధికారులతో మాట్లాడి అధిక వడ్డీ వసూలను తక్షణమే నిలుపు చేస్తామని మెప్మా పిడి చెప్పారని తెలిపారు. కానీ బ్యాంకు మేనేజరు ఈ సమస్య పట్ల ఏమాత్రం స్పందించకుండా మా బ్యాంకు రూల్స్ ఇంతే, ఉంటే ఉండండి లేకపోతే వేరే బ్యాంకుకు మారండి అని మహిళలతో దురుసుగా ప్రవర్తించారు. మెప్మా అధికారుల మాటను కూడా ఖాతరు చేయకపోవడాన్ని వారు తప్పు పట్టారు. మంగళవారం ధర్నా అనంతరం మరోసారి మెప్మా అధికారులను కలవగా యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ తో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అధిక వడ్డీ వసూలు ఆపకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఐద్వా నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా ఒంగోలు నగర నాయకురాళ్ళు కే రాజేశ్వరి, యస్‌డి అమీరున్నీసా, సిఐటియు నాయకులు ఎస్‌డి హుస్సేన్, డ్వాక్రా గ్రూపు మహిళలు వి కోమలి, నాగలక్ష్మి, ఝాన్సీ, వి లక్ష్మి, జి శాంతకుమారి, వి రమణమ్మ, శ్రీదేవి, వీరమ్మ, సరోజిని, తదితరులు పాల్గొన్నారు.

# ఏఎంసి చైర్మన్‌గా గాలి రామకృష్ణారెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 22)
సర్వేపల్లి ఏఎంసీ చైర్మన్‌గా నియోజకవర్గంలోని పిడుగురిపాలెంకు చెందిన గాలి రామకృష్ణారెడ్డిని ఏఎంసీ చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు అందాయి. ఆయన గత 30 సంవత్సరాలుగా మండల టిడిపి అధ్యక్షుడిగా పనిచేశారు. మండలంలో టిడిపిని బలోపేతం చేసేందుకు తీవ్ర కృషి చేశారు. ఇలాంటి దృష్టిలో పెట్టుకొని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆయనకు ఈ పదవి ఇప్పించారు. ఆయనకు రావడం పట్ల నియోజకవర్గంలోని పలువురు టిడిపి నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ పదవి ఇచ్చినందుకు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలకు ఈ పదవి ద్వారా న్యాయం చేస్తానని ఆయన తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వంలో పార్టీని నమ్ముకుని ఉంటే ఏ కార్యకర్తకైనా న్యాయం జరుగుతుందన్న ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. తమ నాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీజనల్ వ్యాధుల పై జాగ్రత్తలు పాటించండి

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 22)
కనిగిరి పట్టణంలో తమ్మ కుంట పంచాయతీ తుమ్మగుంట శ్రీ రంగాపురం గ్రామంలో నివసిస్తున్న గ్రామ ప్రజలందరికీ తగిన జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని గాయం తిరుపతిరెడ్డి సూచించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందువల్ల వాతావరణ మార్పులతో సేజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని గాయం తిరుపతిరెడ్డి తెలిపారు. ఇళ్ళల్లో, పరిసర ప్రాంతాలలో మీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వ్యాప్తి చెందుతాయి. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మురికి గుంతల్లో కాలువల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరిచి నివాసాల్లో వర్షపు నీరు చేరుతూ ఇబ్బందులు పడుతున్న తుమ్మకుంట గ్రామ ప్రజలు వర్షాల వల్ల ఇబ్బందులు తలెత్తకుండా ప్రజలు అందరూ, పొలాల్లో కూలి పనికి వెళ్లే గాలులు వీచే టైంలో విద్యుత్ స్తంభాల దగ్గరకి వెళ్ళకండి. వర్షానికి పిడుగులు పడే అవకాశాలు కూడా ఎక్కువగా ఉన్నాయి. రైతులు కూడా పంట పొలాలలో కరెంటు బోర్డు దగ్గర జాగ్రత్తలు గ్రహించండి తడిచేతుల తోటి స్విచ్చులు వేయటం అలాంటి చేయి రాదు గాలులు వేసేటప్పుడు చెట్లు కింద బర్రెలు, దూడలు, ఎద్దులు, ఆవులు, ఎడారిలో కట్టేయడం మంచిదన్నారు. ప్రతి ఒక్కరు నష్టపోకుండా జాగ్రత్తలు పాటించాలని టిడిపి నాయకుడు ఇండ్ల రామకృష్ణ తెలిపారు.



# మానవులందరికి భగవద్గీత పుస్తకావిష్కరణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 22)
తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మప్రచార పరిషత్ ,స్థానిక వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులచే డా. ఆకెళ్ళ విభీషణశర్మ ఎంఏ, పీహెచ్‌డీచే రచించ బడిన మానవులందరికి – భగవద్గీత లిఅనే పుస్తకావిష్కరణ ఈరోజు టిటిడి కల్యాణమండపం నందు జరిగింది. భగవద్గీతలోని 18 అధ్యాయాల విషయాలు క్రోడీకరించి సామాన్య మానవులకు ముఖ్యంగా విద్యార్థులకు భగవద్గీత సారమును అందించడమే ఈ పుస్తకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఉభయ రాష్ట్రాల విద్యార్థులకు ఉచితంగా ఈ పుస్తకాలను టిటిడి అందిస్తున్నది. మన ప్రకాశం జిల్లా కు 20,000 పుస్తకాలు పంపించడం జరిగింది. ఈ పుస్తకాలు కావలసిన పాఠశాల యాజమాన్యం మరియు ప్రధానోపాధ్యాయులు వారు కావలసిన పుస్తకాలు టిటిడి కల్యాణ మండపం, సంతపేట, ఒంగోలు వారి వద్ద నుండి కార్యాలయ సమయం లో స్కూల్ ముద్ర సంతకం చేసి ఉచితంగా పొందవచ్చు. ఈ కార్యక్రమంలో ప్రాధనోపాధ్యాయులు సైకం వెంకటరెడ్డి , ప్రసన్న చెన్నకేశవస్వామి దేవస్థానం మాజీ సభ్యులు పాలపర్తి లక్ష్మీ నారాయణ, గిరి ప్రదక్షిణ కమిటీ ఫౌండర్ జంధ్యం రమణగుప్తా, సభ్యులు రాఘవరెడ్డి, హిందూ చైతన్య వేదిక జిల్లా సహా కన్వీనర్ దగ్గుమాటి వెంకారెడ్డి, శ్రీరామాలయం, అంబేద్కర్ నగర్ కరవది చైర్మన్ గొలిమి వేంకటేశ్వర్లు, శ్రీవారి సేవకులు ఎం అరవిందలక్ష్మి, సీహెచ్ శివప్రసాద్, షణ్ముఖ వెలుగు స్టాఫ్ ఫొటోగ్రాఫర్ ఉబ్బా అశోక్ పుస్తకావిష్కరణలో పాల్గొన్నారు. టిటిడి ప్రోగ్రాం అసిస్టెంట్ రావినూతల రామకృష్ణ నిర్వహించారు. పూర్తి వివరాలకు 7386662048 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

## వాడ వాడలా ఫ్లెక్సీలు, ఎమ్మెల్యేని కలిసి అభినందనలు తెలిపిన నాయకులు కార్యకర్తలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 22)
సూళ్లూరుపేట ఎమ్మెల్యే, ఆ శాసనసభ నియోజకవర్గానికి తొలి మహిళా శాసన సభ్యురాలుగా ఎన్నికైన డాక్టర్ నెలవల విజయశ్రీ జన్మదిన వేడుకలు సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. మంగళవారం ఆ నియోజకవర్గంలో వాడ వాడల శాసనసభ్యురాలు జన్మదిన వేడుకలను కార్యకర్తలు, నాయకులు ఘనంగా నిర్వహించారు. తొలి మహిళా శాసన సభ్యురాలుగా ఆ నియోజకవర్గానికి ఎన్నికైన తర్వాత ఆమె జన్మదినంను కార్యకర్తలు నాయకులు ఘనంగా నిర్వహించారు. సూళ్లూరుపేట లోని ఆమె స్వగృహంలో కార్యకర్తలతో సందడి వాతావరణం ఏర్పడింది. ప్రతి ఒక్కరూ కలిసి ఆమెకు బొకేలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట లోని ఓ కళ్యాణ మండపంలో ఆమె జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమె చేత కేకు కట్ చేయించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. నాయుడుపేట అన్న క్యాంటీన్లో కార్యకర్తలు నాయకులు జన్మదిన సందర్భంగా ఉచితంగా అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పొట్లపూడి రాజేష్ గాలి రాజేష్ చంద్రశేఖర్ వృద్ధి చెందు శివ నాయుడు తేజ రాజులు కలసి కేతన కట్ చేశారు. తొలిసారిగా ఆ నియోజకవర్గానికి మహిళా శాసనసభ్యురాలు కావడం అత్యధికంగా మంచి మెజార్టీతో గెలవడం, ఎన్నికైన తర్వాత తొలి జన్మదినం కావడంతో కార్యకర్తలు నాయకులు అందరూ కలిసి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఈ వేడుకలు జరుపుకోవడం అందర్నీ ఆనందాన్ని నింపింది. కాగా ఆమె ఆదేశాల మేరకు శాలువాలు, బొకేలు తేవద్దని ఆదేశించిన కొంతమంది బొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె బొకేలు బదులు పలకలు, పుస్తకాలు, పెన్నులు తీసుకొని రావాలని ఆదేశించారు. ఏది ఏమైనా అందరూ కలిసికట్టుగా ఈ జన్మదిన వేడుకలను నిర్వహించడం సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలను ఆశ్చర్యపరిచింది.

# పొలం పిలుస్తుంది కార్యక్రమంపై అవగాహన



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, అక్టోబర్ 22)

మండలంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా కడూరు,అర్దూరు గ్రామాల్లో పర్యటించి పంటల సాగు యాజమాన్య పద్ధతుల గురించి వివరించి చర్చించడం జరిగింది. తప్పనిసరిగా వరిలో కాలిబాటలు ప్రతి రెండు మీటర్లకు 20 సెంటిమీటర్ల చొప్పున వదులుకోవలెను. నారు కొనలు త్రుంచి నాటుకోవడం ద్వారా కొంత వరకు ఆకుముడత వంటి తెగుళ్లు నివారించేందుకు వీలుంటుంది అని వరిలో కలుపు నివారణ చర్యలు గురించి సత్యవేడు సహాయ వ్యవసాయ సంచాలకులు సుబ్రమణ్యం వివరించారు. వ్యవసాయ శాఖ నుండి రాయితీ పట్టలు ,స్ప్రేయర్లు, నాగేళ్లు అందించాలని రైతులు కోరడం జరిగింది. ఎరువులు అందుబాటులో ఉంచాలని రైతులు కోరడమైనది. వ్యవసాయ మార్కెట్ యార్డు నందు కోత అనంతరం విత్తనాలు నిల్వ చేసుకోవచ్చు అని తెలియజేయడం జరిగింది పశుపోషణ గురించి వివరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ద్వారకానాథ్, విస్తరణ అధికారి ప్రవీణ్, వ్యవసాయ సహాయకులు గీర్వాణీ, పవన్, పశువైద్యులు గౌరి, సహాయకులు మౌళి, నాగభూషణం, మార్కెట్ కమిటీ నుంచి భాస్కర్, గ్రామ కార్యదర్శి దాయానంద్, గ్రామ సర్పంచ్‌లు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నెలవల విజయ్ శ్రీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు







(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇన్‌ఛార్జి, అక్టోబర్ 22)

సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తడ మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేలూరు చంద్రయ్య , తెలుగుదేశం పార్టీ యూత్ నాయకులు వేలూరు మధు, నెలవల విజయ శ్రీకి ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పేద విద్యార్థిని,విద్యార్థులకు పుస్తకాలు నోట్ బుక్స్ పెన్సు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాదలూరు పంచాయితీ తెలుగుదేశం పార్టీ అభిమానులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పని చేద్దాం

## వైసీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 22)

నెల్లూరులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని 52వ డివిజన్ వార్డు కన్వీనర్ పెంచలయ్య , వైస్సార్సీపీ నాయకులు కరీముల్లా, శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైసిపి నాయకులు,బూత్ కన్వీనర్లు కార్యకర్తలు కలిశారు. నెల్లూరు నగరంలో పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పని చేద్దామని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వారికి సూచించారు. ప్రజలు,కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. ప్రజలకు అండగా స్థానిక సమస్యల పరిష్కార దిశగా పనిచేయాలని సూచించారు.

# భాధ్యత లేకుండా హైవే పై వాహనాలు నడిపే వాహనాల తనిఖీ

## సరైన పత్రాలు లేని వాహనదారులకు కౌన్సిలింగ్

## పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన 20 వాహనదారులకు రూ.15 వేల జరిమానా



(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, అక్టోబర్ 22)

ప్రాణాల విలువ తెలుసుకో కుండా 16 వ నంబర్ జాతీయ రహదారి పై సరయిన పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన 20 వాహనాలకు రూ.15 వేల జరిమానా విధించారు. మంగళ వారం సింగరాయకొండ సర్కిల్ టంగుటూరు టోల్ గేట్ వద్ద సిఐ చావా హాజరత్యయ్య తన సిబ్బంది తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహన దారులు, వాహన చోదకులకు సిఐ కౌన్సెలింగ్ ఇచ్చారు. రహదారి పై వాహనాలు నడిపే వారు తమ ప్రాణాల తో పాటు ఎదుటి వారి ప్రాణాల పట్ల కూడా భాధ్యత ఉంటుందని గుర్తుంచుకోవాలని ఆయన హితవు చెప్పారు. ఇంటి నుండి వాహనం తీసుకుని బయలు దేరేవారు వెంట హెల్మెట్, వాహనం పత్రాలు, భీమా చెల్లింపు ఇతర పత్రాలను తమ వెంట తెచ్చుకోవాలని సిఐ హాజరత్యయ్య పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన తన సిబ్బంది తో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. వాహనాల ద్వారా ప్రభుత్వం నిషేధించిన మాదక ద్రవ్యాలు రవాణా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటీవల జరుగుచున్న వరుస దొంగతనాల నేపథ్యం లో ఆటో చోదకులు, యజమానులకు సూచన చేస్తూ ప్రయాణీకులను ఎక్కించుకున్న సందర్భంలో వాహనం ఎక్కిన వాటిని పరిశీలించాలని ఎవరైనా అనుమానాస్పదంగా ఉంటే వారి గురించి సమీపంలోని పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట టంగుటూరు ఎస్ఐ నాగమల్లేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.



# హెచ్ఈసీ గ్రూప్‌కు మరింత ప్రాధాన్యత పెరుగుగుతుంది

## సిహెచ్ఈసి గ్రూపు ప్రారంభించిన వారు విద్యార్థులకు మేలు జరిగి ఉద్యోగావకాశాలు మెరుగుపడతాయి

## ఏపీ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ కృతిక శుక్లాను కలిసిన హిస్టరీ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం

## ఉలవపాడు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గారపాటి గోపీచంద్ ప్రకాష్





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 22)

హెచ్‌జీఎల్ఏ (హిస్టరీ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్) రాష్ట్ర కార్యవర్గం ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీమతి డాక్టర్ కృతిక శుక్లని వారి కార్యాలయంలో కలిసి సీహెచ్ఈసీ గ్రూప్ ప్రారంభించుట ద్వారా విద్యార్థులకు మరింత మేలు జరిగి ఉద్యోగావకాశాలు మెరుగు పడతాయని తెలిపారు. అలాగే గ్రూప్ కాంబినేషన్‌లో కంప్యూటర్స్, టూరిజం ప్రవేశపెట్టుట ద్వారా హెచ్ఈసీ గ్రూప్‌కు మరింత ప్రాధాన్యత పెరుగుగుతుందని వివరించారు. చరిత్ర సబ్జెక్టు ను కామన్ సబ్జెక్టు గా చేయుట వలన విద్యార్థులకు పోటీ పరీక్షలకు మరింత అవకాశాలు మెరుగవుతాయని తెలపటం జరిగింది. మేడమ్ గారు సానుకూలంగా స్పందించారు. తరువాత టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు సీనియర్ నాయకులు వర్ల రామయ్యని, గుడివాడ శాసన సభ్యులు వెనిగండ్ల రాముని, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబుని, హెచ్‌జేఎల్ఏ కేవస్ లక్ష్మణరావుని కలిసి అసోసియేషన్ రిప్రెసెంటేషన్ ఇవ్వటం జరిగింది. వారు అందరూ సానుకూలంగా స్పందించారు. కలిసిన వారిలో హెచ్‌జేఎల్ఏ రాష్ట్ర అధ్యక్షులు గారపాటి గోపీ చంద్ ప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి రామ మోహన్‌రెడ్డి, ఉప అధ్యక్షులు పాటిబండ్ల లాబాను, సంయుక్త కార్యదర్శి కె వాసుదేవరావు, మహిళా కార్యదర్శి ఎస్‌వి ప్రేమ కుమారి, ఆర్గనైజింగ్ కార్యదర్శి కె బుజ్జిబాబు, ఆఫీస్ కార్యదర్శి ఐ ఇందిర, పబ్లిసిటీ కార్యదర్శి షేక్ నసీర్ అహ్మద్, ప్రధాన సలహాదారులు ములకల గంగాధరరావులు వున్నారు.

# మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనంబేటి విజయ భాస్కర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నేతలు

(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, అక్టోబర్ 22)

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నాయుడుపేట మాజీ ఏఎంసి చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్ రెడ్డికి పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం నాయుడుపేట పట్టణంలో పి ఎమ్ ఆర్ నగర్‌లోని ఆయన నివాసంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్ రెడ్డి భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు,నాయకులకు అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకట రమణారెడ్డి, పిగిలాం చెంగయ్య, చెందేటి సుజాత పలువురు నాయకులు విజయ భాస్కర్ రెడ్డికి శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విజయ భాస్కర్‌రెడ్డి నిండు నూరేళ్లు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ టిడిపి నాయకులు ఆకాంక్షించారు.



# భూ అక్రమదారుల పై ఉక్కు పాదం మోపుతాం

## సిఐ వెంకటేశ్వర్లు




(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 22)

భూ అక్రమదారులపై ఉక్కు పాదం మోపుతామని సిఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఇటీవల మాదిరెడ్డి పాలెం మాజీ సర్పంచ్ ఓంకార్‌పై హత్యయత్నానికి పాల్పడిన ముద్దాయి పోలా రమేష్ ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పొదిలి సీఐ టివెంకటేశ్వర్లు కోరారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రజలు ఎవరు కూడా తొందరపడి సరైన పత్రాలు లేకుండా భూములను కొని ఇబ్బందులు కొనితెచ్చుకోవద్దని హితవు పలికారు. మాజీ సర్పంచ్ ఓంకార్ పై కిరాయి హంతకులతో హత్యాయత్నంకు పాల్పడిన పోల రమేష్ కోసం గాలిస్తున్నామన్నారు. పొదిలి ఎక్కువగా భూదందాలు, డబుల్ రిజిస్ట్రేషన్ తదితర అక్రమాలకు పాల్పడుతున్నారని, అలాంటి వ్యక్తుల పై సమాచారం అందించాలని, అధిక వడ్డీలు వసూలు చేసే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మీడియా సమావేశంలో ఎస్ఐ వి వేమన పాల్గొన్నారు.

# ఘనంగా నెలవల విజయశ్రీ పుట్టినరోజు వేడుకలు

## మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇన్‌ఛార్జి, అక్టోబర్ 22)

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ జన్మదిన వేడుకలు శేష సాయి కళ్యాణ మండపంలో అత్యంత వైభవంగా జరిగాయి. సూళ్లూరుపేట నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి నాయకులు భారీ కేకులు కట్ చేసి నెలవల విజయశ్రీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నెలవల విజయశ్రీ ప్రచారంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం సూళ్లూరుపేట నియోజకవర్గంలో, శ్రీ సిటీ పరిధిలో ఉన్న 25 కంపెనీలతో కలసి మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని సత్య సాయి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూళ్లూరుపేట నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత భారీ స్థాయిలో పాల్గొని తమ దరఖాస్తులను కంపెనీ యాజమాన్యాలకు సమర్పించారు. పై కార్యక్రమంలో ఆరు మండలాల నిరుద్యోగ యువత, టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

# అయోడిన్ లోపంతో వచ్చే రుగ్మతులపై అవగాహన ఉండాలి

## రాష్ట్రీయ బాల్య స్వాస్థ్య జిల్లా అధికారిణి డాక్టర్ భగీరధి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 22)

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల్య స్వాస్థ్య జిల్లా అధికారిణి డాక్టర్ భగీరధి యన్.సి.డి నోడల్ అధికారి ఒంగోలు రాంనగర్ నందు స్థానిక పాఠశాలలో అయోడిన్ లోప వ్యాధుల నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అయోడిన్ లోప వ్యాధుల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భగీరధి మాట్లాడుతూ అయోడిన్ లోపంతో వచ్చే రుగ్మతుల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. అయోడిన్ లోపం వల్ల చిన్నారులలో ఎదుగుదల లోపించడం, బుద్ధి మాంధ్యం పెద్దల్లో థైరాయిడ్ సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. మనుషుల శారీరక పెరుగుదలకు, అభివృద్ధి, మానసిక వృద్ధి, గర్భస్థ పిండం, చిన్న పిల్లల్లో మెదడు ఎదుగుదలకు, తెలివితేటలకు దోహదపడుతున్నది అని వివరించారు. గర్భవతులు తీసుకునే ఆహారంలో అయోడిన్ లేకపోతే మంద బుద్ధి, వినికిడి లోపం, మూగతనం వంటి సమస్య లతో పిల్లలు పుట్టవచ్చని చెప్పారు. కొన్ని సార్లు గర్భస్రావం కలిగే ప్రమాదం ఉంటుందన్నారు. ముఖ్యంగా గర్భిణులు, చిన్న పిల్లలు అయోడిన్ కలిగిన ఉప్పునే వాడాలన్నారు. అయోడిన్ కల్గిన ఉప్పుకు త్వరగా ఆవిరయ్యే గుణం ఉంటుందన్నారు. ఎండ వేడిమి, గాలి తగలకుండా జాగ్రత్త తీసుకోవాలి, అలాగే అయోడిన్ని గాలి చొరబడని మూత ఉన్న డబ్బాలో నిల్వ చేయాలని సూచించారు. అయోడిన్ లోపంతో అనర్థాలు అయోడిన్ లోపం వల్ల మనిషిలో అనేక మానసిక రుగ్మతలు తలెత్తుతాయని తెలిపినారు అయోడిన్ లోపంతో పిల్లలు అభ్యసన సామర్థ్యాన్ని కోల్పోవడంతో పాటు, మానసిక ఎదుగుదల లోపిస్తుందన్నారు. మెడలో వాపునకు కారణమై గాయిటర్ వ్యాధి వస్తుందన్నారు. గర్భిణులకు గర్భస్రావం, తక్కువ బరువున్న పిల్లలు పుడతారని చెప్పారు. నివారణకు ప్రతి ఒక్కరూ అయోడిన్ ఉప్పు వాడాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ అనిల్ సూపర్ వైజర్ హెడ్ మాస్టర్, పిల్లలు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# సభ్యత్వాల నమోదును ఒక సవాలుగా తీసుకోండి



కార్యకర్తల కష్టాలు, కన్నీళ్లు అన్నీ నాకు తెలుసు
నేను కూడా కార్యకర్త స్థాయి నుంచే వచ్చిన వాడిని
కార్యకర్తల సంక్షేమం కోసం రాజీపడను
నేటి నుంచి కార్యకర్తల కోసం ప్రతి రోజు
7 నుంచి 8 గంటల వరకు ప్రత్యేక సమయాన్ని కేటాయిస్తాను
మీరు నాకు అండగా ఉండండి
స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ సారి కూడా
100 కి 100 శాతం గెలిచి తీరుతాం
నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 22)**
నేటి సాయంత్రం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు శిక్షణా సదస్సు కార్యక్రమాన్ని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని కాదని, 16 నెలల ముందే అధికారాన్ని వదులుకొని వచ్చి నేను పడ్డ బాధలు, ఇబ్బందులు అన్నీ జిల్లా ప్రజలకు తెలుసని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి





శ్రీధర్‌రెడ్డి అన్నారు. కష్టాల్లో నాకు తోడుగా నిలిచారు. నేను పోటీ చేసింది వేలకోట్ల కోటీశ్వరుడి మీద. ఒక గ్రామంలో గాని, ఒక్క డివిజన్‌లో గాని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ రాలేదని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. నన్ను నమ్మి తెలుగుదేశంపార్టీలో చేరిన కార్పొరేటర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు గౌరవం ఎక్కడ తగ్గకుండా చూసుకుంటామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. తెలుగుదేశంపార్టీకి నేను కొత్తనై తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు నన్ను అక్కున చేర్చుకున్నారని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు.

# ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

## పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా రక్తదాన కార్యక్రమం నిర్వహించిన ప్రకాశం పోలీసులు

## రక్తదానం చేసిన 169 మంది







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 22)**
పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు దర్శి సబ్ సబ్-డివిజన్ పరిధిలో పోలీసులు దర్శిలోని పీజిఎన్ కళ్యాణ మండపంలో రక్తదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలు పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేసే పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు, స్వచ్ఛందంగా ఉత్సాహంగా ముందుకు వచ్చి 169 మంది రక్తదానం చేసారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలకు గుర్తుగా నేడు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని, వారు చేసే ఈ రక్తదానం ఆపదలో ఉన్న ఎంతో మంది ప్రాణాలను రక్షించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. రక్తదానం చేసిన పోలీసు సిబ్బంది, విద్యార్థులు, ప్రజలకు పోలీస్ అధికారులు ఫ్రూట్ జ్యూస్ , బిస్కెట్లను అందజేసారు. సమాజంకు రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన సిబ్బంది, విద్యార్థులు మరియు ప్రజలను జిల్లా అధికారులు అభినందించి, సర్టిఫికేట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ, దర్శి సర్కిల్ సర్కిల్ సీఐ రామారావు, ఎస్ఐలు మురళి, నాగరాజు, మల్లికార్జున, బ్రహ్మనాయుడు, వేమన, శివ, శివ బసవరాజు, తదితరులు పాల్గొన్నారు.





# మానవత్వం చాటుకున్న మంత్రి గొట్టిపాటి





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 22)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈరోజు అధికారిక కార్యక్రమం నిమిత్తం క్యాంపు కార్యాలయం నుంచి ఒంగోలుకు వెళుతున్న క్రమంలో మార్గమధ్యలో త్రోవగుంట వంతెనపై గుర్తు తెలియని వాహనం బైక్‌ను ఢీ కొట్టడంతో, తీవ్ర గాయాలతో రోడ్డుపై పడి ఉన్న ఓ వ్యక్తిని చూసిన మంత్రి వెంటనే తన కాన్వాయ్‌ను ఆపారు. హుటాహుటిన ఘటనా స్థలానికి వెళ్లి, క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స అందించారు. గాయపడిన వ్యక్తి బల్లికురవ మండలం, అంబడిపూడి గ్రామానికి చెందిన కొవ్వూరి కోటేశ్వరరావుగా గుర్తించారు. వెంటనే అంబులెన్స్ పిలిపించి ఒంగోలు కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. కిమ్స్ డాక్టర్లకు ఫోన్ చేసి, యాక్సిడెంట్ వివరాలు తెలిపి, క్షతగాత్రుడికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేశారు.

# 25 నుంచి అఖిల భారత పశుగణన సర్వే

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 22)**
ఈ నెల 25వ తేదీన నుంచి వచ్చే యేడాది ఫిబ్రవరి నెలాఖరు వరకు 21వ అఖిల భారత పశుగణన సర్వే చేపట్టబోతున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా పశుసంవర్థక అధికారి బేబీరాణి సమక్షంలో ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పశువులకు సంబంధించిన సమగ్ర గణాంకాలు ఉంటే వాటికి సంబంధించిన పథకాలను రాష్ట్ర ప్రభుత్వం సమర్థంగా రూపొందించగలుతుందని చెప్పారు. ఈ దృష్ట్యా ప్రతి ఇంటికీ సిబ్బంది వెళ్లి పశువులకు సంబంధించిన వివరాలను సేకరిస్తారని, ప్రజలందరూ వారికి సహకరించాలని కలెక్టర్ సూచించారు.

# మహిళలకు ఉచిత బస్సు హామీ అమలు ఎప్పుడు..?

## కాంగ్రెస్ పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జావీద్ అన్వర్





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం డివిజన్ ఇన్‌ఛార్జి, అక్టోబర్ 22)**
చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని వెంటనే అమలు చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు షర్మిలమ్మ ఆదేశాల మేరకు మార్కాపురం నుండి దోర్నాల వెళ్లే ప్రయాణికులతో కలిసి కాంగ్రెస్ పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి సయ్యద్ జావీద్ అన్వర్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. బస్సులో ప్రయాణించే మహిళలకు టిక్కెట్టును అందించి ఉచిత బస్సు హామీ ఏమైంది బాబు? అమలు ఎప్పుడు?అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత సయ్యద్ జావిద్ అన్వర్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి120రోజులు దాటిన ఇప్పటివరకు ఏ హామీ నెరవేర్చకపోవడం చూస్తే ఎన్నికల కోసమే హామీలు ఇచ్చి అమలు చేయడంలో విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తామని ఖర్చు లేకుండా రాష్ట్రంలో ఎక్కడైనా ప్రయాణం చేయవచ్చని ప్రగల్భాలు పలికిన కూటమి సర్కార్ ఇప్పటివరకు అమలు పరచకపోవడం ఆశ్చర్యాన్ని కలిగించిందని తెలిపారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఉచిత బస్సు పథకాన్ని అమలు చేయాలనీ కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. పోస్ట్ కార్డులను కూడా సియం చంద్రబాబుకు పంపుతున్నట్టు తెలిపారు. మాట ఇచ్చి అమలు చేయలేకపోతే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఏపీ అధ్యక్షురాలు షర్మిలమ్మ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని సయ్యద్ జావీద్ అన్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గాలి వెంకటరామిరెడ్డి, రామకృష్ణరెడ్డి, షేక్ ఇస్మాయిల్, వెంకటరెడ్డి, షమి అహమద్, రిజ్వాన్, హమీద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రయాణికులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల భద్రతే ఆర్టీసి ముఖ్యం

## డిపో మేనేజర్ సయనా బేగం



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 22)**
కనిగిరి డిపోలో నూతనంగా భాద్యతలు చేపట్టిన డిపో మేనేజర్ (ఎఫ్.ఎ.సి)మహమ్మద్ సయనా బేగం బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె సంస్థలో తిరుగుతున్న బస్సు సర్వీస్‌ల గురించి అలాగే ప్రయాణికులకు అందించే సౌకర్యాల గురించి వివరించారు. ప్రయాణికులకు మంచి సౌకర్యాలు అందిచడానికి విలేకరుల నుండి సలహాలు తీసుకోవడం జరిగింది. ప్రయాణికులకు కనిగిరి నుండి ఒంగోలుకు అదనపు సర్వీస్ లు తిప్పాలని,మంచి నీటి సౌకర్యం,మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని సూచించారు.ఉన్నత అధికారులకు విషయాలు తెలియపరచి డిపో అభివృద్ధి కి కృషి చేస్తామన్నారు. ప్రమాదల నివారణకు తీసుకుంటున్న చర్యల గురించి అడుగగా ప్రమాదాల నివారణకు, ప్రయాణికులకు ఉద్యోగుల భద్రతకు సంస్థ చేపట్టిన చర్యలు గురించి ఆమె వివరించారు. అలాగే స్పెషల్ హైయర్ సర్వీసుల గురించి వివరిస్తూ కార్తీక మాసం లో భక్తుల సౌకర్యార్థం కనిగిరి డిపో నుండి పంచారామాలు అమరావతి, పాలకొల్లు, భీమవరం, ద్రాక్షా రామం, సామర్లకోటకు సర్వీస్‌లు కల్పించామని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నవంబర్ నెలలో ప్రతి ఆదివారం పంచారామాలకు, అరుణాచలంకు కనిగిరి నుండి ప్రత్యేకంగా బస్సులు నడుపుతున్నట్లు తెలియజేశారు. అలాగే శుభకార్యాలకు పెళ్లిళ్లకు తక్కువ ఖర్చుతో మెరుగైన సౌకర్యాలతో బస్సులు అద్దె ప్రాతిపదిక పై ఇవ్వబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేకరులతో పాటు ఆర్టీసీ ఆఫీస్ సూపరింటిండెంట్ రాణి పాల్గొన్నారు.

# పీడీఎస్‌యూ 50 ఏళ్ల అర్ధ శతాబ్దోత్సవ సభలను జయప్రదం చేయండి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 22)**
విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, శాస్త్రీయ విద్యాసాధన కోసం 1974 లో ఏర్పడిన పీడీఎస్‌యూ, 50 సంవత్సరాలుగా నిరంతర విద్యారంగ సమస్యల కోసం పోరాడుతూ, అనేక మంది విలువైన విద్యార్థి రత్నాలు ప్రాణాలు కోల్పోయారని వారి అడుగుజాడల్లో మరింత ముందుకు పోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు ఎల్ రాజశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు ఒంగోలులోని మాదాల నారాయణ స్వామి భవనంలో అర్ధ శతాబ్దోత్సవ సభలకు సంబంధించిన వాల్ పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు. రాజశేఖర్ మాట్లాడుతూ పీడీఎస్‌యూ ఏర్పడి 50 ఏళ్ళు అయిన సందర్భంగా అక్టోబర్ 24న హైదరాబాద్ నగరంలోని ఉస్మానియా యూనివర్సిటీలో సభ జరుగుతుందని, అలాగే నవంబర్ 5న విజయవాడ నగరంలోని ఎం.బి.వి.కె భవనంలో సభలు జరుగుతాయని,,ఈ సభలు జయప్రదం చేయాలని కోరారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని ప్రైవేటీకరణ,కాషాయకరణ వైపు తీసుకెళ్తున్నాయని, నూతన జాతీయ విద్యా విధానం ద్వారా విద్యార్థుల మెదళ్లలో అశాస్త్రీయ భావజాలాన్ని నింపి, వారిని పనికిరాని వారిగా తయారు చేస్తుందన్నారు. ఇటువంటి భావజాలానికి వ్యతిరేకంగా పోరాడాలని విద్యార్థులకు పిలుపునిస్తున్నాం. రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయి, బీటెక్, ఎంటెక్ చదువుకున్న విద్యార్థులు గ్రామాలలో పొలం పని చేసుకుంటున్నారని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించలేని ప్రభుత్వాలు అవసరమా అని ప్రశ్నించారు? అందుకనే అందరికీ విద్యా ఉద్యోగ అవకాశాలు కల్పన కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్యామ్, జిల్లా కార్యదర్శి జెల్లీ వెంకటేష్, కోశాధికారి కోటయ్య, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు